
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, కిడ్నీ,పక్షవాతం,థైరాయిడ్ వ్యాధులతోపాటు అన్ని రకాల నొప్పులకు సమూలంగా వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :25 సంచిక :38 సంపాదకులు: కోటకొండ ఎర్ల విజయరాజు మంగళవారం 16 జూన్ 2026 పేజీలు :12 వెల రూ5 /-


# విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్..



ప్రభుత్వ ఆస్పత్రులు, స్కూళ్ల వద్దనే భావనను తొలగించేలా కసరత్తు

## పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం

**ఖైరతాబాద్:**వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ఒ మిల్క్ పథకాన్ని రాజ్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులకు పుస్తకాలు ఒ నోట్ బుక్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్ , యశస్వినీ రెడ్డి , కలెక్టర్ ప్రియాంక ఆలా ,డీఈవో యాదయ్య , మన్నా ట్రస్ట్ సీఈవో లీనా జోసెఫ్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే 29 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం ఒ పాలు పథకాన్ని ప్రారంభిస్తుంది.. విద్యార్థులకు దీని ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తుంది. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా బడి బాట కార్యక్రమం ద్వారా డ్రాప్ ఔట్ విద్యార్థులను బడి లోకి తీసుకురావడం ఇతర పాఠశాలల్లోకి వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివేలా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని అన్నారు.స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వం దాదాపు 800 కోట్లు ఖర్చు చేస్తుంది.. పిల్లలందరూ మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని పౌష్టిక ఆహారం అందిస్తున్నాం. ఈరోజు నుండి - మిగతా3లో

# అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం..

## స్వాగతించిన ప్రధాని మోదీ..



అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఒప్పందంతో పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం నెలకొనడమే కాకుండా సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రాకపోకలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా ద్వారా ప్రధాని మోదీ స్పందించారు 'గత కొద్ది నెలలుగా పశ్చిమాసియాలో కొనసాగిన ఘర్షణల వల్ల అనేక దేశాల్లో ప్రాణనష్టం సంభవించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించి, శాశ్వత పరిష్కారానికి దోహదపడుతుంది. సుస్థిరమైన తుది ఒప్పందం కుదిరేలా.. మిగిలిన అంశాలపై కూడా సానుకూల చర్చలు కొనసాగుతాయని ఆశిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించేలా శాంతి ఒప్పందం ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు . ఈ ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు యుద్ధ చర్యలను నిలిపివేసి, ప్రపంచ చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మార్గాన్ని తిరిగి తెరవడానికి అంగీకరించాయి. దీనివల్ల అంతర్జాతీయ చమురు మార్కెట్లలో ధరలు తగ్గుముఖం పట్టాయి.



## ఇందిరమ్మ ఇళ్లకు 77 లక్షల దరఖాస్తులు

## స్థలం లేనివారికీ మంజూరు

**హైదరాబాద్:**తెలంగాణ రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మంచి స్పందన వస్తోంది. ఇప్పటివరకు ఇళ్లకోసం దాదాపు 77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలి విడత ఎల్1లో సొంత స్థలం ఉండి ఇళ్లు లేని 23 లక్షల మందిని ప్రభుత్వం ఎంపిక చేసి రూ.6,500 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం రెండో విడత మంజూరు చేయనుంది. ఇక స్థలం లేనివారికి ప్రభుత్వ స్థలాల్లో కట్టించాలని భావిస్తోంది. కాగా తొలి విడతలో పూర్తయిన ఇళ్లు ఆమోదయోగ్యంగా ఉండటంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు ఆసక్తి పెరిగింది.

# ధాన్యం కొనుగోలులో తెలంగాణపై కేంద్రం వివక్ష

## మంత్రి తుమ్మల ధ్వజం



**హైదరాబాద్, జూన్ 15:** తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. మద్దతు ధర , ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా.. కేంద్రం నుంచి ఆశించిన స్పందన లభించడం లేదని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కేవలం మద్దతు ధరను ప్రకటించి, ఆ తర్వాత కొనుగోళ్ల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకుంటోందని ఆయన ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకే రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, అలా నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నా కూడా ఎందుకు తమపై ఇంత వివక్ష అని మంత్రి తుమ్మల ప్రశ్నించారు. మద్దతు ధర ప్రకటించిన అన్ని రకాల ధాన్యాలనూ సేకరించాల్సిన ప్రాథమిక బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పుకొంటూ, రాష్ట్ర రైతాంగాన్ని, ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కేంద్రం చేతులెత్తేసినా రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనకాడలేదని, ఇప్పటికే 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నతో పాటు, 2 లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలను రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ఈ ధాన్యం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా తీసుకోవాలని మంత్రి తుమ్మల డిమాండ్ చేశారు.

# మెట్రోకు కేంద్రం నిధులు ఇవ్వడంలేదు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :**జంటనగరాల ప్రజలకు, క్యూర్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంతర్జాతీయ నగరానికి అంతర్జాతీయ ప్రమాణాలతో రవాణా సౌకర్యాలు ఉండాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. వైఎస్ హయాంలో ఆనాటి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి జైపాల్ రెడ్డి గారు హైదరాబాద్ కు మెట్రో ప్రాజెక్టు తీసుకొచ్చారు . వైఎస్ మరణానంతరం రోశయ్య హయాంలో మొదటిదశ మెట్రో కోసం ఒప్పందాలు జరిగాయి.2017 నాటికి మెట్రో మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రాజెక్టు మొదలైంది. తెలంగాణ వచ్చాక చారిత్రక కట్టడాల సాకుతో మెట్రో మొదటి దశను అడ్డుకున్నారు. కేసీఆర్ చర్యలతో మెట్రో మొదటి దశ మూడేళ్లు ఆలస్యమైందని అన్నారు.15 వేల కోట్లతో పూర్తికావాల్సిన ప్రాజెక్టు 22 వేల కోట్లకు చేరింది. ప్రాజెక్టు ఆలస్యం, కోవిడ్ ప్రభావంతో ఈ ఎల్ అండ్ టీ నష్టాల్లో కూరుకుపోయింది. పదేళ్లు మెట్రో విస్తరణపై గత ప్రభుత్వం ప్రయత్నించలేదు. వాళ్ల ఆస్తులు పెంచుకునేందుకు తప్ప ప్రజల కోసం ఆలోచించలేదు. హైదరాబాద్ మెట్రో 9 వ స్థానానికి పడిపోయిందని అన్నారు.అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెట్రో విస్తరణ జరగాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఫేజ్ 2 కోసం ప్రధానితో పాటు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తిచేశాం. ఫేజ్ 1 నిర్మించిన ఎల్ అండ్ టీ తోనే ఫేజ్ 2 నిర్మించాల్సి ఉంటుందని కేంద్రం నిబంధన పెట్టింది. ఈ ప్రతిపాదనకు ఎల్ అండ్ టీ అంగీకరించలేదు. గత నష్టాలతోనే సతమతమవుతున్న తమకు ఫేజ్ 2 నిర్మించడం కష్టమని తేల్చి చెప్పింది. 30 వేల కోట్ల ఆస్తి సృష్టించినా ఏటా 400 కోట్లు నష్టం వస్తుందని చెప్పిందని

## జర్మన్ భాషా ప్రావీణ్యంతో అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్:**జర్మన్ భాష నేర్చుకోవడంలో క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయానికి మార్గమని రాష్ట్ర మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. విదేశీ భాషల్లో ప్రావీణ్యం సాధించడం ద్వారా యువత అంతర్జాతీయ స్థాయిలో లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన అన్నారు.హైదరాబాద్లోని టామ్కామ్ (TOMCOM) కార్యాలయంలో జర్మన్ భాషా - మిగతా3లో

## కేరళలో 'నిఫా' కలకలం..




### తమిళనాడు అలర్ట్.. సరిహద్దుల్లో మెడికల్ క్యాంప్‌లు, ఆంక్షలు

**చెన్నై/ఊటీ, జూన్ 15:** పొరుగు రాష్ట్రమైన కేరళలో మళ్లీ 'నిఫా' వైరస్ కేసులు వెలుగుచూడటంతో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ నుంచి తమిళనాడులోకి వైరస్ వ్యాపించకుండా నిరోధించడానికి సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకునే ప్రాంతాలతో పాటు పర్యాటక ప్రాంతాలైన నీలగిరి (ఊటీ), కోయంబత్తూరు జిల్లాలపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. తమిళనాడు పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం.. కేరళ సరిహద్దుల్లోని వాలామార్, - మిగతా3లో

# కాంగ్రెస్ గూటికి జగన్!

## చక్రం తిప్పుతున్న రేవంత్...



**హైదరాబాద్, జూన్ 15:**రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ఇప్పుడు ఒకదానికొకటి పెనవేసుకుని, అత్యంత ఆసక్తికరమైన చెస్ గేమ్‌ను తలపిస్తున్నాయి. ఒకవైపు ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా మెల్లగా గళం విప్పుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. జగన్ ప్రధాని మోదీ లేదా కేంద్ర ప్రభుత్వంపై నేరుగా వ్యక్తిగత విమర్శలు చేయకుండా, కేవలం విధానపరమైన వ్యతిరేకతను మాత్రమే ప్రదర్శిస్తూ ఆచి తూచి - మిగతా3లో


# దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు.. కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మోదీ శుభాకాంక్షలు

కష్టపడే నాయకుడని ప్రశంసలు

బొగ్గు, గనుల రంగంలో సంస్కరణలు చేపట్టారని కితాబు

అమిత్ షా సహా ఇతర కేంద్ర మంత్రులూ శుభాకాంక్షలు



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని - మిగతా3లో

## సంపాదకీయం

# టాలీవుడ్ కు ఏమైంది...

తెలుగు సినీ పరిశ్రమ సంక్షోభంలో ఉంది. ఏడాదిగా నిర్మాతకు నికరంగా లాభాలు మిగిల్చిన సినిమా లేదంటే అతిశయోక్తి కాదు. వందల కోట్ల బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న సినిమాలు.. రిలీజ్ ఎప్పుడో తెలియని దుస్థితిలో ఉన్నాయి. దీంతో నిర్మాతకు రిలీజ్‌కు ముందే చుక్కలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఏడాది జరిగితే.. సీజీ వర్క్‌కు రెండుమూడేళ్లు తీసుకుంటూ.. ఏళ్ల తరబడి సాగదీస్తున్నారు. అంత టైమ్ తీసుకున్న సినిమాలు కూడా రిలీజయ్యాక.. సీజీ వర్క్ బాగాలేదనే టాక్ తొలిరోజే బయటికొస్తోంది. ఇలా వందల కోట్ల బడ్జెట్లు.. ఏళ్ల తరబడి షూటింగులతో సినిమా రిలీజ్ కు ముందే నిర్మాతలు మునిగిపోతున్న దుస్థితి టాలీవుడ్‌లో కనిపిస్తోంది. తెలుగు సినీ పరిశ్రమ ప్రస్తుతం సంక్షోభంలో పడింది. గడిచిన ఏడాదిలో అసలు హిట్ మాటే వినలేదంటున్నారు. ఇంకా మాట్లాడితే పుష్ప 2 తర్వాత నిర్మాతలకు నికరంగా డబ్బులు మిగిల్చిన సినిమా లేదని టాలీవుడ్ నిట్టూరుస్తోంది. సినీ పరిశ్రమలో చిన్న నిర్మాతలు ఎప్పుడో మునిగారు. పెద్ద నిర్మాతల స్థితి కూడా పైన పటారం. లోన లొటారంలా ఉంది. చివరకు అమెరికాలో సంపాదించిన డబ్బులతో సినిమాలు తీసే నిర్మాతలు కూడా మునిగిపోతున్నారు.తెలుగు సినీ పరిశ్రమలో మొదట్నుంచీ విజయాల శాతం తక్కువే. ఎన్నో లెక్కలు వేసుకుని.. ఎంతో జాగ్రత్తగా తీసే సినిమాలే ఆడతాయని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. అలాంటిది అసలు కనీస జాగ్రత్తలు తీసుకోకుండా.. గాల్లో లెక్కలు వేసుకుని తీసే సినిమాల గురించి చెప్పాల్సిన పనే లేదు. మొదట్లో కథల ఎంపిక కోసం ఏళ్ల తరబడి చర్చలు జరిగేవి. ఒకసారి కథ తయారయ్యాక కూడా 24 విభాగాల వారి సలహాలు తీసుకునేవారు. అలా బాగా నలిగిన, మార్పులు చేర్పులు చేసిన కథనే తెరకెక్కించేవారు. అలాగే కథకు తగ్గట్టుగా నటీనటుల ఎంపిక ఉండేది. కాంబినేషన్ల కోసం ఆరాటం, క్రేజ్ ఉన్న నటులే ఉండాలనే జంఝాటం ఏమీ ఉండేవి కాదు. పెద్ద హీరోలు అడిగినా కూడా.. ఈ కథ మీకు సరిపడదని నిర్మాతలు, దర్శకులు నిర్మొహమాటంగా చెప్పేసేవారు. ఎందుకంటే అప్పుడు కథే హీరో. సినిమాకే సింహాసనం. నటీనటులు, మిగతా వారికి ఎక్కువ ప్రాధాన్యత లేదు. ఆ రోజుల్లో ఓ సినిమాకు ప్రేక్షకుల ఆదరణ దక్కితే.. దాన్ని మిగతా భాషల్లోనూ డబ్ చేసేవారు. అప్పుడు డబ్బింగ్ రైట్స్ రూపంలోనూ డబ్బులొచ్చేవి. కొన్ని సినిమాలు నేరుగా పెట్టుబడి తేలేకపోయినా.. డబ్బింగ్ రైట్స్ తో నిర్మాతలు గట్టెక్కిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితే లేదు. కాంబినేషన్ల కోసం విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు.తెలుగు సినిమాకు హంగులు, ఆర్భాటాలు చాలా ఎక్కువయ్యాయి. మార్కెట్ కూడా పెరిగిందని కొన్ని హిట్ సినిమాల కలెక్షన్లు చూపించి గొప్పగా చెప్పుకుంటున్నారు. కానీ ఏం మారినా.. విజయాల శాతం మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా ఉంది. ఏటా వందల సినిమాలు రిలీజ్ కావడమే కానీ.. డబ్బులు తెచ్చే సినిమాలు మాత్రం కనిపించడం లేదు. అడపాదడపా హిట్టయ్యే సినిమాల గురించి చెప్పుకోవడమే కానీ.. రెగ్యులర్‌గా లాభాలు మాత్రం రావడం లేదు. ఇప్పటికే సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల ప్రభావం చూచాయగా కనిపిస్తూనే ఉంది. కాకపోతే నిర్మాతలు మాత్రం కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుంది కాబట్టి.. పైన పటారం.. లోన లొటారం స్థితిని మెయింటైన్ చేస్తున్నారు. అమెరికాలో 10-20 ఏళ్ల పాటు డబ్బులు సంపాదించుకుని.. ఆ డబ్బులు పెట్టి సినిమాలు తీస్తున్న ఎన్నారై నిర్మాతలు కూడా నిండా మునుగుతున్నారు. వీరు మొదట పరిమిత స్థాయిలో సినిమాలు తీసి.. కాస్త లాభం కనిపించగానే.. నలుగురైదురు హీరోలు, డైరక్టర్లకు అడ్వాన్సులిచ్చి అడ్డంగా బుక్కైపోతున్నారు.ఒకప్పుడు స్క్రిప్ట్ పూర్తయ్యాక, నటీనటుల డేట్స్ అన్నీ కుదిరితేనే దర్శక-నిర్మాతలు సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లేవారు. రానురానూ మార్పులు వచ్చాయి. షూటింగ్ మొదలయ్యే ముందు కూడా సన్నివేశాలు రాసుకుంటూ కూర్చోవడం వల్ల సినిమా వ్యయపెరిగిపోవడమే కాకుండా, నాణ్యతా దెబ్బతింటోందని సీనియర్ నటులు, రచయితలు వివిధ ఇంటర్వ్యూల్లో చెప్పారు. స్క్రిప్ట్ పూర్తయిన తర్వాత మరింత మెరుగు కోసం చిన్న చిన్న మార్పులు చేసుకోవచ్చు కానీ, అప్పటికప్పుడు కొత్త సన్నివేశాలు రాయడం కూడా నిర్మాణ వ్యయం పెరగడానికి కొన్నిసార్లు కారణమవుతోంది. ఇక సృజనాత్మకత పేరుతో దర్శకులు వేయించే సెట్లు, అనవసర హంగులు, విదేశీ ప్రయాణాలు.. ఇవన్నీ నిర్మాణ వ్యయాన్ని తడిసి మోపెడు చేస్తున్నాయి. ఇవన్నీ నిర్మాతలపై మోయలేని భారం మోపి.. అంతిమంగా టాలీవుడ్‌కి తీరని నష్టం చేస్తున్నాయి. సినీ పరిశ్రమకు ఎవరో పని గట్టుకుని నష్టాలు తేవడం లేదు. స్వయంగా చిత్ర పరిశ్రమే చేజేతులా సంక్షోభాన్ని కొనితెచ్చుకుంటోంది. ఇప్పటికే సగం మునిగింది. కనీసం ఇప్పటికైనా మేలుకోకపోతే.. నిండా మునిగే ప్రమాదం లేకపోలేదు. అనారోగ్యకర పోకడల్ని మొదట్లోనే తగ్గించుకునే ప్రయత్నం చేస్తే.. పరిస్థితి ఇక్కడదాకా వచ్చేది కాదు. కానీ పెడ ధోరణుల్ని ట్రెండ్ గా, కొత్త తరహా మార్కెటింగ్ సూత్రాలుగా చెప్పుకుని అదే ఒరవడిలో కొట్టుకుపోతున్నారు. ఎవరైనా సీనియర్లు సలహాలివ్వబోయినా.. వినిపించుకోవడం లేదు. అదేమంటే కాలం మారిందని చెబుతూ.. తెలుగు సినిమాని చేజేతులా చంపేయటానికి కంకణం కట్టుకున్నారు. కనీసం తెలుగు సినిమాల్ని ఓటీటీలు కూడా ఎందుకు కొనడం లేదని ఎవరూ ఆలోచించడం లేదు. ఇప్పటికైనా టాలీవుడ్ ఆత్మావలోకనం చేసుకోకపోతే.. రాబోయే రోజుల్లో తెలుగు సినీ పరిశ్రమ ఒకటుండేది అని చెప్పుకోవాల్సి వస్తుందేమో. అందుక ఇకనైనా ఒకరిపై ఒకరు నెపం నెట్టేసుకునే ప్రయాస మానేసి.. అందరూ కలిసి సమష్టి బాధ్యత తీసుకుంటే కానీ.. తెలుగు సినిమా పరిశ్రమ గాడిన పడే పరిస్థితి కనిపించడం లేదు.

# హ్యాట్రిక్ పై యోగి గురి...

**లక్నో, జూన్ 15:** భారత రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్తరప్రదేశ్ లో ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ రికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. గతంలో లాగా కాకుండా, ఈసారి ఎన్నికలకు ముందే యోగి ఆదిత్యనాథ్ తామే సీఎం అభ్యర్థిగా బరిలోకి దిగుతారని పార్టీ జాతీయ నాయకత్వం అధికారికంగా ప్రకటించడం గమనార్హం. గత లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సాధించిన విజయాలకు బ్రేక్ వేయడమే కాకుండా, విపక్షాల ఓటు బ్యాంకును ముక్కలు చేసేందుకు యోగి మార్క్ పొలిటికల్ స్కెచ్ సిద్ధమైంది.అఖిలేష్ యాదవ్ విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చిన ౹ాణూ పిచ్డే, దళిత్, అల్పసంఖ్యాక్ - వెనుకబడిన, దళిత, మైనారిటీల కూటమి ఫార్ములాను దెబ్బతీయడమే యోగి ప్రధాన ఎజెండా. దీనికోసం ఇటీవల యూపీ క్యాబినెట్‌ను విస్తరిస్తూ ఆరుగురు కొత్త మంత్రులతో యోగి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ విస్తరణ వెనుక పక్కా సోషల్ ఇంజనీరింగ్ దాగి ఉంది. సమాజ్ వాదీ పార్టీ బలంగా నమ్ముకునే యాదవేతర ఓబీసీ , దళిత సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో పెద్దపీట వేయడం ద్వారా అఖిలేష్ యాదవ్ ఓటు బ్యాంకు పునాదులను కదిలించేలా యోగి వ్యూహాత్మక అడుగులు వేశారు. ఎస్పీ సాంప్రదాయ ఓటు బ్యాంకు అయిన యాదవేతర వెనుకబడిన కులాలను తమ వైపు తిప్పుకోవడం ద్వారా అఖిలేష్ ౹ాణూ ముసుగును తొలగించాలని యోగి ప్లాన్ చేస్తున్నారు. సమాజ్ వాదీ పార్టీలో యాదవుల ఆధిపత్యంపై అసంతృప్తిగా ఉన్న ఇతర



ఓబీసీ ఉప-కులాలను మౌర్య, కుర్మీ, నిషాద్, రాజ్‌భర్ వంటి వర్గాలను బీజేపీ తన వైపు తిప్పుకుంటోంది. ఇందుకోసం చిన్న చిన్న ప్రాంతీయ పార్టీలతో పొత్తులను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఆయా సామాజిక వర్గాల చివరి లబ్ధిదారుడికి చేరేలా యోగి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కుల సమీకరణాలతో పాటు రాష్ట్రాన్ని కుదిపేసే క్రైమ్, గ్యాంగ్‌స్టర్ సంస్కృతిని ఉక్కుపాదంతో అణచివేయడం ద్వారా శాంతిభద్రతల అంశాన్ని మరోసారి తన ప్రధాన ఆయుధంగా మలుచుకుంటున్నారు.ఇక రాజకీయంగా విపక్షాలను డిఫెన్స్‌లో పడేసేందుకు యోగి ఆదిత్యనాథ్ మరోసారి తన పాత వైభవమైన 'హార్డ్ హిందుత్వ' అస్త్రాన్ని ప్రయోగించారు. ఇటీవల కుషీనగర్, గొండాలలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన నేరుగా సమాజ్ వాదీ పార్టీని రామ విరోధులు గా అభివర్ణించారు. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు దశాబ్దాల పాటు అయోధ్య రామందిర నిర్మాణాన్ని అడ్డుకున్నాయని, 500 ఏళ్ల హిందువుల నిరీక్షణకు డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే ముగింపు పలికిందని గుర్తు చేశారు. అఖిలేష్ యాదవ్ ఇటీవల అవలంబిస్తున్న సాఫ్ట్ హిందుత్వ పాలిటిక్స్‌ను యోగి తీవ్రంగా ఎండగడుతున్నారు. అభివృద్ధి జాతీయ భద్రత అనే అంశాలను కూడా యోగి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఒకప్పుడు అల్లర్లకు, మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు బ్రహ్మోస్ మిసైల్ తయారీ కేంద్రాలు వస్తున్నాయని, పాకిస్తాన్‌ను సైతం గడగడలాడించే రక్షణ పరిశ్రమలు యూపీ గడ్డపై ఏర్పాటవుతున్నాయని ఆయన చెప్పుకొస్తున్నారు. నవ్య అయోధ్య, కాశీ విశ్వనాథ్ కారిడార్ ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించామని, గతంలో జరిగిన పరీక్షల పేపర్ లీకేజీల నిందితులను జైలుకు పంపామని వివరిస్తున్నారు.అఖిలేష్ యాదవ్ కులాల వారీగా ఓట్లను ఏకం చేసే ప్రయత్నం చేస్తుంటే.. యోగి ఆదిత్యనాథ్ మాత్రం ఆ ఓట్లను చీలుస్తూ హిందూ ఓటు బ్యాంకును ఏకం చేస్తూనే, యాదవేతర వెనుకబడిన వర్గాలను అధికారంలో భాగస్వాములను చేసే ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. గడిచిన రెండు ఎన్నికల కంటే కూడా 2027 లో యూపీ అసెంబ్లీలో భారీ మెజార్టీతో బీజేపీ తిరిగి పీఠాన్ని దక్కించుకుంటుందని యోగి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రూరమైన పొలిటికల్ మైండ్ గేమ్‌లో అఖిలేష్ యాదవ్ యోగి స్పీడ్‌ను ఎంతవరకు తట్టుకుంటారనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

# నోరు.. అండర్ వేరూ.. ప్రతీ చోట కాపీ

**లక్నో,జూన్ 15:** ఉత్తర ప్రదేశ్ ఒకటి. ప్రస్తుతం అక్కడ పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి ఎంపిక పరీక్షలు జరుగుతున్నాయి.. ఉత్తరప్రదేశ్ పెద్ద రాష్ట్రం కాబట్టి సహజంగానే నిరుద్యోగ సమస్య అధికంగా ఉంటుంది. పైగా చాలా రోజుల తర్వాత అక్కడి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో భారీగానే నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.. ఇప్పటికే శారీరక దారుఢ్య పరీక్షలు పూర్తయ్యాయి. రాత పరీక్షలు నడుస్తున్నాయి. రాత పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించడానికి అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. పరీక్ష నిర్వహిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకు దారితీస్తోంది.ఉత్తర్ ప్రదేశ్ లోని జౌన్ పూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో నిర్వహించిన తనిఖీలు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. అక్కడ డిటెక్టర్ తో



ప్రతి అభ్యర్థిని తనిఖీ చేస్తున్నారు. ఒక అభ్యర్థి తన అండర్వేర్లో ఫోన్ పెట్టుకుని వచ్చాడు. అది కాస్త డిటెక్టర్ ద్వారా చేసిన తనిఖీల్లో బయటపడింది. దీంతో అభ్యర్థులను ముందుగా అండర్వేర్లో డిటెక్టర్ పెట్టి పరీక్షిస్తున్నారు. ఆ తర్వాత దానిని నోట్లో కూడా పెడుతున్నారు. అండర్వేర్ నుంచి నోరు వరకు దేనిని వదలకుండా డిటెక్టర్ పెడుతుండడంతో అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటికి నోరు మెదపకపోయినప్పటికీ.. ఉద్యోగం కావాలి కాబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో దానిని తట్టుకుంటున్నారు."ఉద్యోగం సాధించాలంటే కష్టపడాలి. అందులో తప్పులేదు. కానీ ఇలా అండర్వేర్ లో డిటెక్టర్ పెట్టి మళ్ళీ దానిని నోట్లో పెడితే దానిని ఏమనుకోవాలి.. అసలు ఇలా తనిఖీ చేస్తారా.. దీనిని తనిఖీ అంటారా.. ఇంతగనం ఇబ్బంది పెడితే ఎలా పరీక్ష రాయాలి. పరీక్ష రాయడానికి వచ్చిన వారంతా కూడా పేద, మధ్య తరగతివారే. వారికి ఉద్యోగం కావాలి కాబట్టి ఇదంతా భరిస్తున్నారు. కానీ ఇంత ఇబ్బంది పడుతూ ఉద్యోగం సాధించడం అవసరమా అనిపిస్తోందని" సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# టార్గెట్ టూ ధర్డ్....

2024 ఎన్నికల తరువాత మోదీ ప్రభుత్వం ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వచ్చింది. కానీ, గత రెండేళ్లుగా తన బలాన్ని పెంచుకోవడానికి బీజేపీ చాలా చాలా ప్రయత్నాలు చేస్తున్నది. దీర్ఘకాలంగా తమతో ప్రయాణం చేస్తున్న కొన్ని పార్టీలు, పరిస్థితులను బట్టి మారే మరికొన్ని మిత్ర పక్షాలు, రాజకీయ అవసరాలు, అంశాలవారీగా మద్దతిచ్చే పక్షాలకు దగ్గరయ్యేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నది. లోక్‌సభలో ప్రస్తుతం బీజేపీకి 240 సీట్లు ఉన్నాయి.ఎన్డీయే మిత్రపక్షాలను కలిపినా 293 సీట్లతో సాధారణ మెజారిటీ మాత్రమే ఉన్నది. మూడింట రెండొంతుల మెజారిటీ కావాలంటే 362 సీట్లు అవసరం. మూడింట రెండొంతుల మెజారిటీ లేకపోతే ఏమవుతుందో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి అనుభవంలోకి వచ్చింది. దీంతో వివిధ పార్టీలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే 20 మంది టీఎంసీ ఎంపీలు లక్ష్యంగా ఆపరేషన్ లోటస్‌కు తెరదీసినట్టు తెలుస్తున్నది.వీరితో పాటు శిరోమణి అకాలీదళ్ కూడా బీజేపీతో జతకట్టే అవకాశం ఉంది. ఎందుకంటే, త్వరలో జరుగనున్న పంజాబ్ ఎన్నికల్లో అకాలీదళ్‌తో బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే, ఈ రెండు పార్టీల సభ్యులను కలుపుకొని ఎన్డీయే బలం 318కి చేరుతుంది. ఇక తమిళనాడులో డీఎంకేను తోసిరాజని టీవీకేతో కాంగ్రెస్ జతకట్టింది. డీఎంకే గతంలోనూ ఎన్డీయేతో కలిసి పనిచేసింది.ఇటీవల ఇండీ కూటమి సమావేశానికి కూడా డీఎంకే దుమ్మా కొట్టింది. ఈ క్రమంలో డీఎంకేను బీజేపీ సంప్రదించవచ్చు. ఇక వైఎస్సార్సీపీ. టీడీపీతో ఆ పార్టీకి రాజకీయ శత్రుత్వం ఎట్లా ఉన్నప్ప టికీ, మొదటినుంచీ బీజేపీతో సత్సం బంధాలు కొనసాగుతూనే ఉన్నా యి. ఝార్ఖండ్ ముక్తి మోర్చా ఇటీ వలి కాలంలో బీజేపీకి అనుకూ లంగానే మాట్లాడుతున్నది. ఎన్నిక ల్లో ఓటమి తరువాతి పరిణామాల క్రమంలో బీజేడీ నేత నవీన్ పట్నాయక్ మళ్లీ బీజేపీ వైపు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా కీలకమైన బిల్లుల విషయంలో మాత్రం బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ వస్తున్నది. ఇప్పుడు కూడా అదే వైఖరి కొనసాగించవచ్చు.ఇక శరద్ పవార్‌కు బీజేపీతో మంచి సంబంధాలే ఉన్నాయి. ప్రస్తుతానికి ఇండీ కూటమితో కలిసి ఉన్నప్పటికీ, కూతురు సుప్రియ రాజకీయ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. పవార్‌ను బీజేపీ సంప్రదిస్తే, ఆ పార్టీకి ఉన్న 8 మంది బలం ఎన్డీయేకు చేకూరుతుంది. కాకపోతే, టీఎంసీతో పాటు, ఎన్సీపీని విలీనం చేయాలని సోనియాగాంధీ ఇప్పటికే ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ఇందుకు ఆ పార్టీలు ఏ మేరకు అంగీకరిస్తాయనేది చూడాలి. శరద్ పవార్‌తో పాటు డీఎంకేను తనకు అనుకూలంగా మార్చుకోగలిగితే.. బయటి నుంచి కూడా ముఖ్య బిల్లుల విషయంలోనైనా మద్దతు ఇచ్చే పార్టీల బలాన్ని కలుపుకొంటే మోదీ ప్రభుత్వ బలం దాదాపు 355కి చేరుకుంటుంది. మూడింట రెండొంతుల మెజారిటీకి ఇంకా ఏడుగురు తక్కువవుతారు. ఇక రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజారిటీ అంటే 163. బీజేపీ సొంత బలం 113, మిత్రపక్షాలను కలుపుకొంటే ఈ సంఖ్య 144కి చేరుతుంది. పది మంది టీఎంసీ సభ్యులను కలిపితే 154కి చేరుకుంటుంది. బీజేపీకి మద్దతుగా వైఎస్సార్సీపీ 7, బీజేడీ 5, ముగ్గురు ఇండిపెండెంట్లను కలిపితే 169 అవుతుంది. దీంతో రాజ్యసభలో ఎన్డీయేకు పూర్తి మెజారిటీ వచ్చినట్టే. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.ముఖ్యమైన బిల్లులను పాస్ చేయించు కోవ డానికి ఈ సంఖ్య చాలా కీలకమవు తుంది. ఉమ్మడి పౌరస్మృతి, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు, ఒకే దేశం, ఒకే ఓటు వంటి బిల్లులను ఆమోదించుకోవడానికి బీజేపీకి ఇప్పుడు నంబర్ అవసరమవుతుంది. ము ఖ్యంగా లోక్‌సభలో మెజారిటీ కోసం బీజేపీ పెద్దలు చాలా జాగ్రత్తగా పావులు కదుపు తున్నారు.మరో వైపు ఈసీ కూడా భారత ఎన్నికల సంఘం కేంద్ర పాలకపక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, గత 12 ఏళ్లుగా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి జేబుసంస్థగా మారిందనే ఆరోపణలు, విమర్శలు అనేకం. స్వతం త్ర ప్రతిపత్తి గల ఈ రాజ్యాంగ సంస్థ పక్షపాతంతో అధికారంలో ఉన్న బీజేపీకి వంతపాడుతున్నదని ప్రజాసం ఘాలు, ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అధికార పార్టీకి అనుకూలంగా లక్షల ఓట్లు తొలగించి విపక్షాల ఓటమికి కారణమైందనే ఆరోపణలు ఈ మధ్యకాలంలో మిన్నంటుతున్నాయి.సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పక్కనపెట్టి, ఎలక్షన్ల కమిషనర్లను ఎంపిక చేసే కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తిని తప్పించి, కేంద్ర ప్రభుత్వం కొత్త గా తీసుకువచ్చిన చట్టం ఏకపక్షంగా ఉండటంతోనే ఎన్నికల కమిషన్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదనే విమర్శ కూడా ఉంది. ఇటీవల మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీచేసిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది.అయితే, ఈ క్రమంలో ఈసీ వ్యవహరించిన తీరు పై అనుమానాలు రాకమానదు. ఎన్నికలు నిస్సందేహం గా, నిష్పక్షపాతంగా జరగాలి. ఎన్నికల పవిత్రతను కాపాడాల్సిన అంతిమ బాధ్యత ఎన్నికల సంఘంపైనే ఉం టుంది. కానీ, కంచె చేను మేసిందన్నట్లుగా ఎన్నికల సం ఘం నిర్ణయం ఉన్నది. నిజంగానే అభ్యంతరాలు ఉంటే వివరణ కోరాల్సింది. అయితే, ఎన్నికల కమిషన్ అలా చేయలేదు. తెలంగాణలో ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండా, మీనాక్షికి సంబంధం లేని కేసులో వచ్చిన



నోటీసులను సాకు చూపి నామినేషన్ తిరస్కరించడం సబబు కాదు. ఈ తతంగం వెనుక బీజేపీ ఉందనే ప్రచారం జరుగుతున్నది.మొన్నటికి మొన్న తమిళనాడులో గవర్నర్ అవలంబించిన తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగించింది. అక్కడ ప్రజలు ఎన్నుకున్న అతిపెద్ద పార్టీని ప్రమాణస్వీకారానికి పిలువకుండా, రెండు రెండు ఆరు అన్నట్లుగా గవర్నర్ వ్యవహారశైలి ఉన్నది. బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరించి తన సీటు గౌరవాన్ని తగ్గించారు. గవర్నర్‌కు సొంతంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చాలా పరిమితమని తెలిసి కూడా కర్రపెత్తనానికి ఒడిగట్టారు. రాజ్యాంగ పరిషత్ చర్చల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గవర్నర్ల పాత్రను చాలా స్పష్టంగా వివరించారు.బ్రిటిష్ పార్లమెంటరీ విధానంలోని 'ది కింగ్ కెన్ డూ నో రాంగ్' అనే సూత్రం తెలిసినట్టుగా లేదు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం చూసినా తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్‌కు ముఖ్యమంత్రిగా మొదటి అవకాశం ఇవ్వాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం, అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏ ఒక్క పార్టీకి లేదా కూటమికి స్పష్టమైన మెజారిటీ రానప్పుడు, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అతి పెద్ద పార్టీ నాయకుడిని ఆహ్వానించే విచక్షణాధికారం గవర్నర్‌కు ఉంటుంది.అయితే, ఎమ్మెల్యేల సంతకాలు ముందే కావాలని గవర్నర్ పట్టుబట్టారు. ఇది ముమ్మాటికీ గతంలో ఎన్నడూ లేని కొత్త నిబంధనలను సృష్టించడమేనని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ తతంగాన్ని చూశాక గవర్నర్ వ్యవస్థ అనేది కేంద్ర ప్రభుత్వం చేతుల్లో పావుగా మారిందని అందరికీ అర్థమైపోయింది. మెజారిటీ ఉందో, లేదో తేల్చాల్సింది లోక్‌భవన్ గదుల్లో కాదు కదా? ఈ ప్రాథమిక సూత్రాన్ని విస్మరించి విజయ్ వద్ద మ్యాజిక్ ఫిగర్ లేదని సాకు చూపుతూ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించక, ప్రజా తీర్పును లోక్‌భవన్ అవమానించింది. అసెంబ్లీ వేదికగా మాత్రమే బలనిరూపణ జరగాలని సుప్రీంకోర్టు గతంలో పలు తీర్పుల్లో స్పష్టం చేసిన విషయాన్ని మరువరాదు.

# మంచిర్యాల ఎమ్మెల్యే గుండాగిరి బంద్ చెయ్

## ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం చేస్తుంది:కవిత హెచ్చరిక

**మంచిర్యాల:**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను గుండాగిరి బంద్ చెయమని తెలంగాణ రక్షణ సేన నేత కవిత హెచ్చరించారు.ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం చేస్తుంది. ఈ ప్రాంత ప్రజల ప్రేమను పొంది అన్ని చోట్ల టీఆర్ఎస్ జెండా ఎగురేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అవినీతి కారణంగానే సింగరేణి సంస్థ నష్టపోతోంది. కార్మికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతూ సంస్థను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నారు. గుంటనక్క మాయలో కిషన్ రెడ్డి పడ్డాడు.. ఆయన లేఖ రాయగానే ఈయన ఆరా తీస్తుండు. మేము సింగరేణికి వెళ్తున్నామని తెలిసే గుంటనక్క అక్కడకు వచ్చింది. సింగరేణి హక్కులను కాపాడేది హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.జీఎం చేసే పనులను సీఎం, క్లర్క్ చేసే పనులను డిప్యూటీ సీఎం చేస్తున్నారు. న్యాయం చేయగలిగే పరిస్థితుల్లో ఉండి ప్రతిపక్షాల మాదిరిగా కార్మికుల దగ్గరకు వస్తున్నారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తున్నాం.. రాష్ట్ర ప్రభుత్వం వాటికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలి . కిషన్ రెడ్డి ఈ భూమి పుత్రుడైతే సింగరేణికి మేలు చేయాలని అన్నారు.మంచిర్యాల నుంచే



బొగ్గుబాయి యాత్ర ప్రారంభించుకోవటం ఆనందంగా ఉంది. తెలంగాణలో మేము ఒక ప్రాంతీయ పార్టీగా తెలంగాణ రక్షణ సేనను ప్రారంభించాం. రైతులు, సింగరేణి కార్మికులు ఇలా ఎన్నో అంశాలపై మాట్లాడుతున్నాం. ఇవ్వాళ సింగరేణిలో చాలా మంది కార్మికులను తగ్గించే కుట్ర చేస్తున్నారు. ఓపెన్ కాస్ట్ అంటూ కార్మికులను తగ్గించాలని ప్రయత్నిస్తున్నారు. కానీ అండర్ గ్రౌండ్ మైనింగ్ ద్వారా ఇంకా ఎక్కువ మైనింగ్ చేయవచ్చు. అదే విధంగా తెలంగాణ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించవచ్చు. కానీ సింగరేణిలో కార్మికులకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించటం లేదు. ఆఫీసర్లకు ఒక న్యాయం, కార్మికుడికి ఒక న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కొంచెం లేట్ అయిన సరే అటెండెన్స్ వేయమంటూ వేధిస్తున్నారు. సింగరేణిలో ప్రతి శనివారం ఉద్యోగాల జాతర జరగాలి. కానీ ఇక్కడ ఎంత మంది సస్పెండ్ చేద్దామా అని లెక్కలు వేస్తున్నారు. ప్రభుత్వం అలసత్వం కారణంగానే ఈ పరిస్థితి వచ్చింది. సింగరేణికి ఇవ్వాల్సిన బకాయిలు అన్ని ఇచ్చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. డిప్యూటూ సీఎం భట్టి అంతా తన కనుసన్నల్లోనే జరగాలనే ప్రయత్నం చేస్తున్నారు. కార్మికుల హక్కులను హరిస్తూ వారిపై శాడిజం చూపిస్తున్నారు. సింగరేణి కార్మికులకు సరైన వసతులు కల్పిస్తే బంగారం పండిస్తారు. ప్రతి గని లో పరిస్థితిని మేము గమినించాం. కార్మికులకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. కార్మికులతో వెట్టి చాకిరి చేయించటం సరికాదని అమె అన్నారు.

# తెలంగాణలో భారీ వర్షాలు.. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, జూన్ 15:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారిని అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం



చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని వారికి తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

# విద్యార్థులకు శుభాకాంక్షలు:సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:**వేసవి సెలవుల అనంతరం మళ్లీ బడి బాట పట్టిన విద్యార్థులందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.సీఎం మాట్లాడుతూ "పాఠశాల అనేది కేవలం చదువులు నేర్చుకునే స్థలం మాత్రమే కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయం. ప్రతి పుస్తకం ఒక కొత్త ప్రపంచానికి తలుపు లాంటిది. ప్రతి పాఠం ఒక కొత్త అవకాశానికి మార్గం. విద్య మన భవిష్యత్తుకు వెలుగు నింపే శక్తి. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని విశ్వసిస్తాను. అందుకే అత్యున్నత ప్రమాణాలతో విద్యారంగం విలసిల్లాలని అనేక సంస్కరణలు చేపట్టాం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పోషకాలతో కూడిన ఆహారం అందించడమే కాకుండా అనేక చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రోజును ఉత్సాహంతో ప్రారంభించి, గురువుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించండి. కష్టపడి చదవండి. మంచి విలువలను అలవర్చుకోండి. మీ కలలను నిజం చేసుకునేందుకు నిరంతరం శ్రమించండి. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ నిర్మాతలు. మీలోని ప్రతిభను వెలికితీసి, కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలి. "విద్యే గొప్ప సంపద -- దానిని ఎవరూ దోచుకోలేరు. విద్యతోనే విజయం, విద్యతోనే వికాసం." ఈ విద్యా సంవత్సరం మీ అందరికీ జ్ఞానం, ఆనందం, విజయాలను అందించాలని ఆకాంక్షిస్తూ... అందరికీ శుభారంభం -- ఆనందంగా బడికి వెళ్లండి, ఆసక్తిగా నేర్చుకోండి, ఉన్నత



లక్ష్యాలను సాధించండి" అని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.

# విజయ్ సంగీత కలుసుకున్నారు...

**చెన్నై, జూన్ 15:**తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్.. తన భార్య సంగీతతో కొంతకాలంగా దూరంగా ఉంటున్నారు. విజయ్ త్రిషతో సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నారని తమిళనాడు మీడియాలో కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. వాటికి బలం చేకూర్చే విధంగా త్రిష, విజయ్ అనేక సందర్భాలలో కనిపించారు. లియో, గోట్ సినిమాలో వారిద్దరు కలిసి నటించారు. అంతకుముందు త్రిషతో విజయ్ కలిసి నటించిన గిల్లి సినిమా సరికొత్త చరిత్ర సృష్టించింది.విజయ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రమాణ స్వీకార కార్యక్రమానికి త్రిష వచ్చింది. త్రిషను ఆయన తల్లి సాదరంగా ఆహ్వానించింది.. విజయ్ తండ్రి కూడా ఆమెను ప్రేమతో దగ్గరికి తీసుకున్నాడు. విజయ్ ఎన్నికల ఫలితాలలో ఎక్కువ సీట్లు సాధించిన తర్వాత.. తిరుపతి వెళ్ళిన త్రిష.. నేరుగా ఆయన ఇంటికి వచ్చి శుభాకాంక్షలు తెలియజేసింది. ఆ సమయంలో గంటపాటు త్రిష విజయ్ తో కలిసి ఉంది. ఇటీవల అజిత్ మాతృమూర్తి చనిపోయినప్పుడు త్రిష విజయ్ తో కలిసి వచ్చింది. అంతకుముందు ఓ వేడుకకు విజయ్ తోనే కలిసి కనిపించింది త్రిష.సంగీత ఎన్నికలకు ముందే విజయ్ తో తనకు విడాకులు కావాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ వాయిదాలో ఉంది. త్వరలో వారిద్దరి విడాకులకు సంబంధించి కోర్టు కీలకని తీర్పును వెల్లడించే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగానే విజయ్, సంగీత మళ్లీ కలిసిపోతున్నారని వార్తలు వస్తున్నాయి. కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోవడంతో వారిద్దరు కలిసి జంటగా జీవించడానికి అంగీకారం తెలిపినట్టు తెలుస్తోంది.ముఖ్యంగా విజయ్ తల్లి శోభ ఇద్దరి మధ్య దూరాన్ని తగ్గించడానికి ప్రయత్నించినట్టు సమాచారం. అయితే ఇంతవరకు అధికారికంగా ఈ విషయంపై ప్రకటన రాలేదు. ఒకవేళ విజయ్, సంగీత కలిసిపోతే త్రిష పరిస్థితి ఏంటి అనే చర్చ కూడా నడుస్తోంది. వచ్చే రోజుల్లో వీరిద్దరి వ్యవహారం ఎటు దారితీస్తుందో చూడాలి.విజయ్ సీఎం అయిన తర్వాత భార్య సంగీత శుభాకాంక్షలు తెలియజేయలేదు. కుమారుడు జేసన్, కుమార్తె కూడా సోషల్ మీడియాలో కనీసం విషస్ కూడా చెప్పలేదు. కుమారుడు ఏకంగా తన పేరు నుంచి విజయ్ పేరు ని తొలగించుకోవడం విశేషం.

# కాంగ్రెస్ గూటికి జగన్... !

- మొదటి పేజీ తరువాయి

అడుగులు వేస్తున్నారు. ఇదే సమయంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు కర్ణాటక నుంచి దక్కాల్సిన రాజ్యసభ సీటు చివరి క్షణంలో సాంకేతిక, రాజకీయ కారణాల వల్ల చేజారడం గమనార్హం. ఈ పరిణామాలు ఏపీలోనే కాకుండా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పొలిటికల్ వ్యూహాల్లోనూ పెను మార్పులకు కారణమవుతున్నాయి.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్డీయే కూటమికి దూరంగా జరుగుతూ, లోపాయకారీగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారనే సంకేతాలు పంపడం వెనుక పెద్ద వ్యూహమే ఉంది. ఏపీలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ కూటమిని ఒంటరిగా ఎదుర్కోవడం కంటే, జాతీయ స్థాయిలో యాంటీ-బీజేపీ శక్తులతో జతకట్టడం మేలనే యోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. దీనిని పసిగట్టిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. శుక్రవారం నాటి మీడియా చిట్‌చాట్‌లో జగన్‌కు అనుకూలంగా సానుభూతి వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఏపీలో జగన్ సభలకు, ర్యాలీలకు కూటమి ప్రభుత్వం అనుమతులు నిరాకరిస్తోందంటూ రేవంత్ మాట్లాడటం వెనుక.. భవిష్యత్తులో జగన్ కాంగ్రెస్‌కు దగ్గరైతే తద్వారా వచ్చే పొలిటికల్ మైలేజీని ఒడిసిపట్టాలనే ముందస్తు ప్లాన్ కనిపిస్తోంది.ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుతో నొచ్చుకున్న ఒక వర్గాన్ని శాంతపరిచేందుకే, జగన్ సభల అనుమతులపై రేవంత్ సానుభూతి అస్త్రం విసిరారనే ప్రచారం సాగుతోంది. హైదరాబాద్ గుండెకాయ లాంటి అమీర్‌పేట్ జంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా దివంగత నేత ఎన్టీ రామారావు 23 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపింది. కాంగ్రెస్‌కు బద్ధశత్రువుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే పెట్టడంపై తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ఒక వర్గం తీవ్ర అసంతృప్తికి లోనైంది. ఈ చర్యతో బీఆర్ఎస్, మలిదశ ఉద్యమకారుల నుంచి రేవంత్ విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని వైఎస్సార్ అభిమానులను, రెడ్డి సామాజికవర్గాన్ని సమతూకం చేయడానికి జగన్ ప్రస్తావన తెచ్చారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్టీఆర్ విగ్రహం ద్వారా ఆంధ్రా సెటిలర్లు, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను కొల్లగొట్టడం.. అలాగే జగన్ సభలపై సానుభూతి చూపడం ద్వారా వైఎస్సార్ ఓటు బ్యాంకును కాపాడుకోవడం రేవంత్ మార్క్ డబుల్ గేమ్ .ఈ మొత్తం పరిణామాల వెనుక ఉన్న అసలు లక్ష్యం.. త్వరలో రాబోయే హైదరాబాద్ నగరపాలక సంస్థ ఎన్నికలే. హైదరాబాద్ పరిధిలో ఆంధ్రా మూలాలున్న ఓటర్లు, సెటిలర్లు గెలుపోటములను శాసిస్తారు. గతంలో ఈ ఓటు బ్యాంక్ అంతా బీఆర్ఎస్ వైపు నిలిచింది. ఇప్పుడు కేసీఆర్ బలహీనపడటంతో ఆ ఓట్లను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడమే రేవంత్ రెడ్డి ఏకైక అజెండా అందుకోసమే అటు ఎన్టీఆర్ అభిమానులను, ఇటు వైఎస్సార్ అనుచరులను ఒకేలా ప్రసన్నం చేసుకునే దిద్దుబాటు చర్యలకు ఆయన శ్రీకారం చుట్టారని అంటున్నఏపీలో షర్మిల రాజ్యసభ సీటు మిస్ అవ్వడం కూడా జగన్-కాంగ్రెస్ సాన్నిహిత్యానికి మార్గం సుగమం చేస్తోందనే వాదన ఉంది. ఒకవేళ షర్మిలను కాంగ్రెస్ అధిష్ఠానం పార్లమెంట్‌కు పంపి ఉంటే, జగన్ కాంగ్రెస్ వైపు చూడటం అసాధ్యమయ్యేది. కానీ ఇప్పుడు మారిన సమీకరణాల్లో జగన్ కేంద్రంపై ఒత్తిడి పెంచుతూనే, కాంగ్రెస్‌తో ఫ్రెండ్‌షిప్‌కు సై అంటున్నట్లు సంకేతాలు ఇస్తున్నారు. మొత్తానికి ఏపీలో జగన్ వేస్తున్న అడుగులు.. తెలంగాణలో రేవంత్ రెడ్డి రాస్తున్న పొలిటికల్ స్క్రిప్ట్‌లు రెండూ ఒకదానికొకటి ముడిపడి సాగుతున్నాయి. ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లో రేవంత్ రెడ్డి నడుపుతున్న ఈ మైండ్ గేమ్ రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను ఏ తీరానికి చేరుస్తుందో చూడాలి.

# విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్..

- మొదటి పేజీ తరువాయి

ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభిస్తున్నాం.. వారు స్కూల్ లోనే తినేలా బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేస్తున్నాం. ఉదయం లేవగానే రెడీ అయి స్కూల్ కి రావాలే ఇక్కడే బ్రేక్ ఫాస్ట్ లంచ్ చేయాలి. మీ తల్లిదండ్రులు కష్టపడుతున్న దాని కంటే రెట్టింపు చదువుకొని కష్టపడి మంచి పేరు తీసుకురావాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు ,ప్రభుత్వ హాస్పిటల్ లు వద్దు ,ప్రభుత్వ ఉద్యోగం కావాలని విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నాం.. అందరూ కష్టపడి చదువుకోవాలి. ఈ అల్పాహారం పథకం ప్రీ-ప్రైమరీ (గ్రా) నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వర్తిస్తుంది. అల్పాహారం పథకం ద్వారా విద్యార్థుల్లో ఆకలిని నివారించడం ,పోషకాహార లోపాన్ని తగ్గించడం , ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తోడ్పడటం,పాఠశాల హాజరును పెంచడం,డ్రాప్అవుట్లను తగ్గించడం ,విద్యార్థుల ఏకాగ్రత, విద్యా ప్రతిభను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.

# మెట్రోకు కేంద్రం నిధులు ఇవ్వడంలేదు

- మొదటి పేజీ తరువాయి

అన్నారు.అందుకే ఫేజ్ 2 నిర్మాణంలో భాగస్వామ్యం కామని స్పష్టంగా చెప్పింది. భవిష్యత్ నిర్వహణకు కూడా ఒప్పుకోమని తిరస్కరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి అడిగాం. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఒక్కటే ఏకైక పరిష్కారం అని కేంద్రం చెప్పింది. 30 వేల కోట్ల ఎల్ అండ్ టీ మెట్రో ఆస్తిని 15 వేల కోట్లకే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. 13,600 కోట్లు 8.25 శాతం వడ్డీకి బ్యాంకుల్లో ఎల్ అండ్ టీ మెట్రోపై రుణం తెచ్చుకుంది. ఆ లోన్ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. ఐఆర్ఎఫ్సీ ద్వారా తక్కువ వడ్డీకి రాష్ట్ర ప్రభుత్వం రుణాలు తీసుకోవడానికి . 13,600 కోట్లు 4 శాతం వడ్డీకి జపాన్ సంస్థతో అప్పు తీసుకొచ్చాం. ఇది ఐఆర్ఎఫ్సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ కావాల్సి ఉంది. 1400 కోట్లు మేం కట్టాల్సింది కట్టాం. లోన్ వచ్చినట్లే అని అనుకుంటే కిషన్ రెడ్డి అడ్డుకున్నారు . మే 20 న ఖట్టర్ ను, 21 న అశ్వినీ వైష్ణవ్ ను కలిసి ఇవ్వొద్దని చెప్పారు. అందుకే మేం కిషన్ రెడ్డి వెనక పడుతున్నాం. ఇవాళ నిధులు విడుదల కావాల్సి ఉంది.. ఆ బాధ్యత కిషన్ రెడ్డిదే. మీకు కష్టమనుకుంటే మీ 50 శాతం భాగస్వామ్యం అవసరం లేదు . మీరు ఎన్వోసీ ఇవ్వండి... మేమే పూర్తిగా భరించి మెట్రో విస్తరణ చేసుకుంటామని అన్నారు.మీరు సికింద్రాబాద్ ఎంపీగా ఉన్నారు.. నలుగురు మీ ఎంపీలు ఉన్న ప్రాంతంలోనే మెట్రో విస్తరణ జరగాల్సి ఉంది. ఎందుకు కిషన్ రెడ్డి బాధ్యత తీసుకోరు? వరంగల్ ఎయిర్ పోర్టు స్పీడ్ అయ్యాక వెళ్లి రామ్మోహన్ నాయుడిని కలిశాడు.. ఆ పనులు స్లో అయ్యాయి. జపాన్ సంస్థ ఇప్పటికే నిధులను ఐఆర్ఎఫ్సిజ కి విడుదల చేసింది.. కానీ ×=ఖీజ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయడంలేదు. ఆ డబ్బులకు వడ్డీ ఎవరు కట్టాలి. కిషన్ రెడ్డి చెప్పాలి రిజర్వు బ్యాంకును ఒప్పించిన లెటర్ కూడా తీసుకెళ్లి ఇచ్చాం.. అయినా లోన్ ట్రాన్స్ఫర్ కాకుండా అడ్డుకున్నారు దీనిపై కిషన్ రెడ్డి బాధ్యత తీసుకుంటారా లేదా అని ప్రశ్నించారు.లేకపోతే ఎన్వోసీ ఇచ్చి మీ భాగస్వామ్యం వదులుకుంటారా? అలా చేస్తే మేమే మెట్రో ఫేజ్ 2 కట్టుకుంటాం. కేసీఆర్ రండ అని మాట్లాడితే ఆయన్ను కిషన్ రెడ్డి పల్లెత్తు మాట అనలేదు.. ఎదురు చెప్పలేదు. మేమేం అనకపోయినా మాపై సవాళ్లు విసురుతున్నారు. 122 కి.మీ మెట్రో రెండోదశకు కేంద్రం భాగస్వామ్యం తీసుకుంటుందా లేదా? మెట్రో ఫేజ్ 2 కు ఎన్వోసీ ఇస్తారా లేదా? కిషన్ రెడ్డి చెప్పాలి . ఇవాళ ట్రాన్స్ఫర్ కావాల్సిన లోన్ ట్రాన్స్ఫర్ చేయించండి. కిషన్ రెడ్డి పై మాకు గౌరవం ఉంది... కానీ ఆయనపై అసహనం ఉంది. కిషన్ రెడ్డి వెనక కేటీఆర్ ఉన్నారు... కేటీఆర్ కుట్రలు కిషన్ రెడ్డి సహకరిస్తున్నారు. అహ్మదాబాద్, ఉత్తర ప్రదేశ్, వైజాగ్ కు కూడా మెట్రోను మంజూరు చేశారు.. కానీ తెలంగాణకు ఇవ్వడంలేదు. . వివక్ష ఏ స్థాయిలో ఉందో మీరే అర్థం చేసుకోండి. రాజకీయాల కోసం నేను మాట్లాడటంలేదు. మెట్రో మొదటి దశను స్వాధీనం చేసుకొని, మెట్రో ఫేజ్ 2 ను పూర్తి చేసుకోవడమే మా లక్ష్యమని స్పష్టం చేసారు.

## దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు.. కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

- మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం ఆయన చేస్తున్న కృషి దేశ పురోగతికి దోహదపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు కూడా కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జర్మన్ భాషా ప్రావీణ్యంతో అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- మొదటి పేజీ తరువాయి

శిక్షణ పొందుతున్న విద్యార్థులు, అధ్యాపకులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీలో ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా పెట్టుకున్న యువత కోసం టామ్కామ్ ఆధ్వర్యంలో జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నర్సింగ్, ఇంజినీరింగ్ తదితర రంగాల్లో జర్మనీలో మంచి వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కొత్త భాషను నేర్చుకుని జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగాలు సాధించడం యువతకు గొప్ప అవకాశమని అన్నారు.ఇటీవల మందమర్రిలో ప్రారంభించిన జర్మన్ భాషా శిక్షణ తరగతులకు విశేష స్పందన లభించిందని తెలిపారు. మందమర్రి కేంద్రంలో ఇప్పటికే సుమారు 200 మంది యువత జర్మన్ భాషా కోర్సులో చేరినట్లు వెల్లడించారు.విద్యార్థుల హాజరును నిరంతరం పర్యవేక్షిస్తూ శిక్షణ నాణ్యతను మరింత మెరుగుపరుస్తున్నామని చెప్పారు. విదేశీ ఉద్యోగాలను పొందడంలో భాషా ప్రావీణ్యమే ప్రధాన అడ్డంకిగా మారుతోందని, దానిని అధిగమించేందుకు విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు ఒక్క తరగతిని కూడా మిస్ కాకుండా క్రమం తప్పకుండా హాజరై భాషపై పూర్తి పట్టు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో శిక్షణ పొందితే ఉన్నత స్థాయి భాషా నైపుణ్యాలను సులభంగా సాధించగలరని పేర్కొన్నారు.ఏ భాషనైనా నేర్చుకోవాలంటే నిరంతర అభ్యాసమే విజయానికి మూలమని మంత్రి స్పష్టం చేశారు. ఇటువంటి భాషా శిక్షణ కార్యక్రమాలు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో విజయవంతమైన కెరీర్ నిర్మాణానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేరళలో 'నిఫా' కలకలం..

- మొదటి పేజీ తరువాయి

ఉడుమలైపేట, నాడుగాని, తాళూర్, చోలాడి, పాట్టవయల్ సహా 13 కీలక అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందాలను మోహరించింది. చెక్‌పోస్టుల వద్ద 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులు, నిత్యం పనుల కోసం సరిహద్దులు దాటే వలస కూలీలకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, వాంతులు వంటి నిఫా ప్రాథమిక లక్షణాలు ఉన్నవారిని అధికారులు ప్రత్యేకంగా గుర్తిస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని వెంటనే ఐసోలేషన్‌కు తరలించేందుకు సరిహద్దుల్లో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. నీలగిరి జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , ప్రైవేట్ క్లినిక్‌లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జ్వరం లేదా మెదడు వాపు లక్షణాలతో వచ్చే రోగుల వివరాలను, వారి ట్రావెల్ హిస్టరీని నిరంతరం గమనించాలని, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే స్టేట్ సర్వైలెన్స్ విభాగానికి నివేదించాలని స్పష్టం చేశారు.

వార్తాతరంగాలు
మంగళవారం 16 జూన్ 2026

## గోల్కొండలో సంచలనం సృష్టించిన హత్య కేసు ఛేదించిన పోలీసులు




**హైదరాబాద్, జూన్15:** నగరంలోని గోల్కొండలో సంచలనం సృష్టించిన హత్య కేసును పాతబస్తీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడితో సహా నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరిచారు. వారికి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. ప్రేమ వివాహమే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసులు వెల్లడించారు. 2025, జనవరిలో రుక్సార్ బేగంను మసూద్ చాంది ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ వివాహాన్ని రుక్సార్ సోదరుడు జాహెద్ తీవ్రంగా వ్యతిరేకించాడు. ఈ నేపథ్యంలో వారితో అతడు తరచూ ఘర్షణకు దిగేవాడు. జూన్ 12వ తేదీన సోదరి నివాసానికి తన బంధువులతో కలిసి వెళ్లి మసూద్‌పై జాహెద్ దాడి చేశాడు. ఇనుప రాడ్లు, కత్తులతో బలంగా దాడి చేయడంతో మసూద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ దాడిని మసూద్ తండ్రి షేక్ ఇస్మాయిల్ అడ్డుకోబోయారు. దాంతో ఆయన కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఈ హత్యపై ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏసీపీ సయ్యద్ ఫియాజ్ పర్యవేక్షణలో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో గోల్కొండలో వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఇనుప రాడ్, కత్తిని గోల్కొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాత కక్షలు, ప్రేమ వివాహమే ఈ హత్యకు కారణమని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

## కిడ్నీ మరణాల్లో తెలంగాణ టాప్..

ఐసీఎంఆర్ నివేదికలో షాకింగ్ నిజాలు!

కిడ్నీ వ్యాధుల మరణాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానం

ఐసీఎంఆర్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడి

అదుపులేని మధుమేహమే ప్రధాన కారణమని గుర్తింపు

ప్రతి లక్ష మంది జనాభాలో 19 మందికి పైగా మృత్యువాత

వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిపుణుల సూచన



తెలంగాణలో దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల కారణంగా సంభవిస్తున్న మరణాలు దేశంలోనే అత్యధికంగా ఉన్నాయని తాజా అధ్యయనం ఒకటి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కిడ్నీ వైఫల్యాల మరణాల రేటులో రాష్ట్రం అన్ని రాష్ట్రాలను మించి అగ్రస్థానంలో నిలవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ప్రచురించే ప్రతిష్ఠాత్మక 'ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్'లో ఈ సమగ్ర పరిశోధనాత్మక వ్యాసం ప్రచురితమైంది. ఈ అధ్యయనం ప్రకారం తెలంగాణలో ప్రతి లక్ష మంది జనాభాకు సగటున 19.84 మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. ఇది జాతీయ సగటు కంటే చాలా రెట్లు ఎక్కువ కావడం గమనార్హం. ఢిల్లీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ వైద్య నిపుణులు ఈ పరిశోధన చేపట్టారు. 1990 నుంచి 2023 వరకు 'గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్' గణాంకాలను ఆధారంగా చేసుకుని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కిడ్నీ వ్యాధుల సరళిని, మరణాల రేటును లోతుగా విశ్లేషించారు. ఈ విశ్లేషణలో ప్రతి లక్ష మంది జనాభాలో 10,601 మంది దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నట్లు తేలింది. దేశంలోనే అతి తక్కువగా రాజస్థాన్‌లో ప్రతి లక్ష మందికి 6.71 మరణాలు నమోదవుతుండగా, తెలంగాణలో ఈ సంఖ్య గరిష్ఠంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వ్యాధి కారణంగా ప్రజలు ఆరోగ్యకరమైన జీవితకాలాన్ని కోల్పోవడంలో కూడా తెలంగాణ ముందు వరుసలో ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.

**మధుమేహమే ప్రధాన ముప్పు**

రాష్ట్రంలో కిడ్నీ వ్యాధులు ఇంతగా పెరిగిపోవడానికి ప్రధాన కారణం అదుపులో లేని మధుమేహమేనని పరిశోధకులు తేల్చిచెప్పారు. దేశవ్యాప్తంగా నమోదయ్యే కిడ్నీ కేసుల్లో షుగర్ వ్యాధి పాత్ర 18% నుంచి 24% మధ్యలో ఉండగా, తెలంగాణలో ఈ శాతం చాలా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. మధుమేహాన్ని సకాలంలో గుర్తించకపోవడం, చికిత్స తీసుకుంటున్నా రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రణలో ఉంచుకోకపోవడం వంటి కారణాల వల్ల కిడ్నీలు వేగంగా దెబ్బతింటున్నాయని అధ్యయనం వివరించింది. ముఖ్యంగా పేద, దిగువ మధ్యతరగతి వర్గాల ప్రజలే ఈ వ్యాధికి ఎక్కువగా బలవుతున్నారని, వ్యాధి ప్రాథమిక దశలో ఎటువంటి లక్షణాలు కనిపించకపోవడం, సరైన అవగాహన లేకపోవడంతో సమస్య ముదిరిన తర్వాతే ఆసుపత్రులకు వస్తున్నారని పేర్కొంది.

**ప్రభుత్వానికి నిపుణుల సూచనలు**

ఈ భయంకరమైన పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పరిశోధకులు ప్రభుత్వానికి కొన్ని కీలక సూచనలు చేశారు. కిడ్నీ వ్యాధుల నివారణను ప్రభుత్వం ఒక ప్రాధాన్యతాంశంగా గుర్తించి, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని సిఫార్సు చేశారు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న రోగులందరికీ గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ఉచితంగా క్రియాటినిన్, మూత్ర పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. తద్వారా వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, తీవ్రతను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, పేద రోగులకు ఉచిత డయాలసిస్, కిడ్నీ మార్పిడి సేవలను మరింత విస్తృతం చేసి, సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని, ఇందుకోసం వైద్య మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలని నిపుణులు స్పష్టం చేశారు.

## ఇందిరాగాంధీ బతికుంటే బీజేపీని నిషేధించేవారు: అశోక్ గహ్లోత్



**జైపూర్/న్యూఢిల్లీ, జూన్ 15:** దేశ రాజకీయాల్లో సరికొత్త వివాదం చెలరేగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ గనుక ఇప్పుడు బతికుంటే బీజేపీ లాంటి పార్టీని ఎప్పుడో నిషేధించేవారంటూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ కూడా అంతే ఘాటుగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి హిందువులన్నా, హిందుత్వ అన్నా తీవ్ర ద్వేషమని మండిపడింది. జైపూర్‌లో జరిగిన ఒక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అశోక్ గహ్లోత్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో ఉన్న వాతావరణంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తన 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి 'అత్యంత ప్రమాదకరమైన' వాతావరణాన్ని ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. 'నేను పూర్తి బాధ్యతతో ఈ మాట చెబుతున్నాను.. దేశంలో ప్రస్తుత వాతావరణం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. దేశ ప్రజలు ఇప్పటికైనా మేల్కొనకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు అనుభవించాల్సి వస్తుంది. అధికారంలో ఉన్నవారు ఉద్దేశపూర్వకంగా మతపరమైన ధ్రువీకరణకు పాల్పడుతున్నారు' అని అశోక్ గహ్లోత్ ఆరోపించారు.

# దూకుడు ప్రదర్శించని బీఆరెస్




**హైదరాబాద్, జూన్ 15:** తెలంగాణ రాజకీయాల్లో భారత్ రాష్ట్ర సమితి ప్రస్తుతం ఒక విలక్షణమైన, అత్యంత సంక్లిష్టమైన దశను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోవడం గులాబీ శ్రేణులను తీవ్ర నైరాశ్యంలోకి నెట్టింది. పార్టీ పయనంపై రకరకాల ప్రచారాలు జరుగుతున్న సమయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతర్గత సమావేశాల్లో వచ్చే ఎన్నికల్లో మనది ఒంటరి పోరే.. ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవు అని గట్టిగా చెప్తున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం ఆ మాటలపై ఇంకా నమ్మకం కలగడం లేదు. దీనికి ప్రధాన కారణం.. కేంద్రంలోని బీజేపీపై, మోదీ ప్రభుత్వంపై కేటీఆర్ గానీ, కేసీఆర్ గానీ ఆశించిన స్థాయిలో దూకుడు ప్రదర్శించకపోవడమే. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను నిశితంగా గమనిస్తే, బీఆర్ఎస్ సాంప్రదాయ ఓటు బ్యాంకు క్రమంగా బీజేపీ వైపు మళ్లినట్లు స్పష్టమైంది. గతంలో గులాబీ వైపు నిలిచిన అర్బన్, సెమి-అర్బన్, హిందూ ఓటర్లు గంపగుత్తగా కమలం వైపు మొగ్గు చూపారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఖాళీ చేసిన ప్రతిపక్ష స్థానాన్ని తామే భర్తీ చేశామని, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని బీజేపీ గట్టిగా చాటుకుంటోంది. ఇలాంటి తరుణంలో, తమ ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ మాత్రమేనని, బీజేపీకి అసలు క్షేత్రస్థాయి బలం లేదని కేటీఆర్ ప్రకటిస్తున్నారు. కానీ, తమ ఓట్లను లాగేసుకున్న బీజేపీని ధాటుగా ఎదుర్కోకుండా, కేవలం కాంగ్రెస్‌నే టార్గెట్ చేయడం పొలిటికల్ సర్కిల్స్‌లో పలు అనుమానాలకు తావిస్తోంది. బీజేపీపై సాఫ్ట్ పాలిటిక్స్ నడుపుతూ.. రేపటి ఎన్నికల్లో ఆ పార్టీనే మాకు ప్రధాన ప్రత్యర్థి అని చెప్తే ప్రజలు కన్విన్స్ అవ్వడం కష్టమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది. బీఆర్ఎస్, బీజేపీల మధ్య లోపాయకారీ ఒప్పందం ఉందంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడంలో బీఆర్ఎస్ అధినాయకత్వం విఫలమవుతోంది. కవిత బెయిల్ వ్యవహారం దగ్గర నుంచి నేటి వరకు కేంద్ర సంస్థల దూకుడు తగ్గడం, పార్లమెంట్‌లో కీలక బిల్లులపై బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం వహించడం వంటి పరిణామాలు బీజేపీ-బీఆర్ఎస్ భాయ్ భాయ్ అనే రూమర్లకు మరింత ఆజ్యం పోస్తున్నాయి. నిత్యం సోషల్ మీడియాలో, వార్తల్లో విలీనం లేదా పొత్తుల గురించిన రచ్చ జరుగుతూనే ఉంది. ఈ ప్రచారానికి శాశ్వతంగా చెక్ పెట్టాలంటే కేవలం ఆఫ్‌లైన్ ప్రకటనలు సరిపోవు, క్షేత్రస్థాయిలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆన్‌లైన్, అన్‌గ్రౌండ్ పోరాటాలు చేయాల్సి ఉంటుందని అంటున్నారు. త్వరలో జరగబోయే గ్రేటర్ ఎన్నికలు బీఆర్ఎస్‌కు ఒక పెద్ద యాసిడ్ టెస్ట్. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకోవాలంటే.. అటు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే, ఇటు కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిన అన్యాయాలను అంతే తీవ్రంగా నిలదీయాలి. అలా కాకుండా కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపైనే 100% ఫోకస్ పెట్టి, కేంద్రంపై చిన్న విమర్శ కూడా చేయకపోతే, ప్రజలు బీఆర్ఎస్‌ను కేవలం ఒక 'బి-టీమ్' గానే చూసే ప్రమాదం ఉంది. ఏదైనా ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీలతో తలపడేటప్పుడు రెండు వైపులా సమానమైన దూకుడు ప్రదర్శించినప్పుడే పొలిటికల్ సీరియస్‌నెస్ కనిపిస్తుంది. కేటీఆర్ మాటలకు, చేతలకు పొంతన లేదనే విమర్శలు పోవాలంటే.. బీజేపీ హిడెన్ ఎజెండాను కూడా గులాబీ పార్టీ అంతే ధీటుగా బట్టబయలు చేయాలి. లేదంటే, తాము ఒంటరిగానే పోటీ చేస్తామని బీఆర్ఎస్ ఎంత మొత్తుకున్నా, విశ్లేషకులు గానీ, అటు ఓటర్లు గానీ దాన్ని పెద్దగా పరిగణనలోకి తీసుకోరు. కాబట్టి, సాఫ్ట్ పాలిటిక్స్ పక్కనబెట్టి తీవ్రమైన దూకుడు ప్రదర్శించడమే ఇప్పుడు కేటీఆర్ ముందున్న ఏకైక మార్గం.

# బంజారాహిల్స్ టూ పీవీఎక్స్ ప్రెస్ హైవే

**హైదరాబాద్ జూన్ 15:** హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా కీలక కారిడార్లను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ సరికొత్త మౌలిక వసతుల ప్రాజెక్టును తలపెట్టింది. ప్రధాన నగరం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణం సాఫీగా సాగేలా సరికొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1లోని జీవీకే వన్ మాల్ వద్ద ప్రారంభమై.. మాసబ్‌ట్యాంక్ మీదుగా ప్రస్తుతం ఉన్న పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేకు అనుసంధానం చేసేలా సుమారు 4 కిలోమీటర్ల పొడవైన పైవంతెనను నిర్మించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి హెచ్ఎండీఏ ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే పనులను ప్రారంభించింది. రానున్న రెండేళ్ల కాలంలోనే ఈ కారిడార్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం నగరం నుంచి ఎయిర్‌పోర్టుకు వేగంగా చేరుకోవడానికి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులో ఉన్నప్పటికీ ప్రధాన నగరం నుంచి ఆ ఎక్స్‌ప్రెస్‌వేను చేరుకోవడమే ప్రయాణికులకు పెద్ద నరకంగా మారింది. ముఖ్యంగా రద్దీ వేళల్లో బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1, జీవీకే మాల్, తాజ్‌కృష్ణ, కేర్ ఆసుపత్రి, మాసబ్‌ట్యాంకు జంక్షన్లను దాటడానికి వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. కొన్నిసార్లు ఈ కొద్దిపాటి దూరం దాటడానికే గంటల కొద్దీ సమయం పడుతుండటంతో విమాన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బంజారాహిల్స్, మాసబ్‌ట్యాంక్ వైపు ఇరువైపులా ట్రాఫిక్ సమస్యకు పెద్ద ఊరట లభించనుంది. బేగంపేట, సోమాజిగూడ నుంచి వచ్చే వాహనదారులు పంజాగుట్ట ఫ్లైఓవర్ ద్వారా నేరుగా ఈ కొత్త జీవీకే ఫ్లైఓవర్ ఎక్కి ఎక్కడా ఆగాల్సిన అవసరం లేకుండా ఆరాంఘర్ జంక్షన్‌కు, అక్కడి నుంచి నేరుగా ఎయిర్‌పోర్టుకు చేరుకోవచ్చు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం వ్యూహాత్మక ర్యాంపులను డిజైన్ చేస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12 ప్రాంతంలో ఒక డౌన్ ర్యాంపును నిర్మించనున్నారు. ఇది ఎయిర్‌పోర్టు వైపు నుంచి వచ్చే వాహనాలు రోడ్డు నంబరు 10, 12 వైపు వెళ్లేందుకు ఉపయోగపడుతుంది. అలాగే ఖైరతాబాద్, సోమాజిగూడ నుంచి చింతల్‌బస్తీ మీదుగా రోడ్డునంబర్ 12 వైపు వెళ్లే వాహనాల కోసం చింతల్‌బస్తీ జంక్షన్ వద్ద ప్రధాన ఫ్లైఓవర్ కింద నుంచి మరో చిన్న పైవంతెన నిర్మించాలని అధికారులు యోచిస్తున్నారు. ఇక లక్డీకపూల్, మాసబ్‌ట్యాంక్ జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలు కొత్తగా నిర్మించే ఫ్లైఓవర్ పైకి సాఫీగా వెళ్లేందుకు వీలుగా ఎన్ఎండీసీ భవనం ముందు ఒక అప్ ర్యాంపును ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక త్వరలోనే సిద్ధం కానుందని హెచ్ఎండీఏ





చీఫ్ ఇంజినీర్ రవీందర్ తెలిపారు. డీపీఆర్ రూపకల్పన పూర్తయిన తర్వాత ప్రాజెక్టుకు అయ్యే మొత్తం వ్యయం, భూసేకరణ అవసరాలు, ఇతర సాంకేతిక అంశాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలను శాశ్వతంగా దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పైవంతెన నిర్మాణానికి కృతనిశ్చయంతో ఉందని, నిధుల కొరత లేకుండా వేగంగా పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులతో పాటు పశ్చిమ హైదరాబాద్ ప్రజలకు సైతం ఎంతో వెసులుబాటు లభిస్తుంది.

# నిధుల్లేక నీరసిస్తున్న పాఠశాల పనులు



**నల్గొండ, జూన్ 15:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మన ఊరు - మన బడి' బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాం లో చేసిన పనులకు సంబంధించి రూ. 300 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. ప్రతి నెలా రూ.50 కోట్ల చొప్పున విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్.. గత ఏప్రిల్ నెలలో మాత్రమే రూ.50 కోట్లు చెల్లించింది. విడుదల చేసిన దాంట్లోనూ రూ. 46 కోట్లు ఓ పెద్ద కంపెనీకే ఇచ్చిందని చిన్న కాంట్రాక్టర్లు చెబుతున్నారు. పను లు చేపట్టి మూడేళ్లవుతున్నా బిల్లులు రాకపోవడంతో చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారింది. బీఆర్ఎస్ హయాంలో మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 9 వేల ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, నిర్మాణ పనులు చేపట్టింది. దాదాపు వెయ్యి మంది కాం ట్రాక్టర్లు ఈ పనులు చేశారు. డైనింగ్ హాల్, మ రుగుదొడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రికల్ వంటి మైనర్ పనులను చిన్న కాంట్రాక్టర్లు అప్పగించగా, పేయంటింగ్, స్మార్ట్ క్లాస్‌లకు సంబంధించి డిజిటల్ బోర్డులు ఏర్పాటు తదితర పెద్ద పనులను ఓ బడా కంపెనీకి ఇచ్చారు. వెయ్యి మంది కాంట్రాక్టర్లలో రూ.10 లక్షల లోపు పనులు చేసిన వారు 600 మంది వరకు ఉంటారు. ఇందులో రూ.5 లక్షల లోపు పనులు చేసిన వాళ్లకు దాదాపు రూ.141 కోట్లు, రూ.5- 10 లక్షల లోపు రావాల్సిన బిల్లులు రూ.75 కోట్లు, రూ.10-30 లక్షల లోపు రూ.75 కోట్లు, రూ.30 లక్షలకు పైగా రావాల్సిన బిల్లులు రూ. 50 కోట్లకుపైగా ఉంటాయి. మొత్తం కలిపి చిన్న కాంట్రాక్టర్లకు రూ.350 కోట్ల వరకు చెల్లించా ల్సి ఉంది. ఇందులో రూ.50 కోట్లు విడుదల చేయగా ఇంకా రూ.300 కోట్లు చెల్లించాల్సి ఉం ది. బడా కంపెనీలకు రూ.650 కోట్లకు దాదాపు క్లియర్ చేసినట్లుగా ఓ కాంట్రాక్టర్ తెలిపారు. అప్పులు చేసి మరీ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, బిల్లులు రాకపోవడంతో వడ్డీ భారం పెరుగుతుందని చిన్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి రూ.100 కోట్లు చెల్లిస్తే మైనర్ పనులు చేసిన వారి సమస్యలు పరిష్కారమవుతాయని అంటున్నారు. రూ.5 లక్షల లోపు బిల్లులకు కూడా మూడేళ్లుగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పెద్ద కాంట్రాక్టర్లకు దాదాపు 99 శాతం బిల్లులు క్లియర్ చేసిన ప్రభుత్వం.. తమకు రేపుమాపు అంటూ కాలయాపన చేస్తుందని అంటున్నారు. ప్రభుత్వాన్ని బిల్లులు అడిగితే డబ్బుల్లేవు, ఉన్నప్పుడు ఇస్తామని అంటుంది. ఎప్పుడు అడిగినా ఇదే మాట చెబుతుంది. గత ప్రభుత్వంలో కూడా బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఈ ప్రభుత్వంలో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రతి నెలా రూ.50 కోట్ల చొప్పున విడుదల చేస్తానని గత ఏప్రిల్ నెలలో మాత్రమే రూ.50 కోట్లు ఇచ్చింది. ఇందులోనూ 90 శాతం వరకు ఓ బడా కంపెనీకే పోయాయి. ఈనెలలో మరో రూ.50 కోట్లు మంజూరు చేశామంటున్నారు. అవి ఇంకా జమ కాలేదు. అధికారులను అడిగితే నేడోరేపో జమ అవుతాయని అంటున్నారు.

## భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్టు..



**హైదరాబాద్:** ఆరు నెలల పాపతో మహిళ బిల్డింగ్ పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్న కేసులో భర్తను రిమాండ్ కు తరలించారు. మియాపూర్లో మయూరి నగర్ పరిధిలోని ఓ అపార్ట్మెంట్లో నివసిస్తూ, తన ఆరు నెలల పాపతో ఆరవ అంతస్తు నుండి దూకి ఈషా సాహు(37) అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. రెండో కూతురు పుట్టిందని భర్త భూపేంద్రసాహు వేధించడమే కారణమని మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి భర్తను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ప్రమాదంలో తల్లి అక్కడికక్కడే మృతిచెందగా, పాప గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

## సోదరి కలిపించడంలేదు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ పిర్యాదు



**హైదరాబాద్:** మాజీ మేయర్, తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్మన్ గద్వాల విజయలక్ష్మి తన సోదరి కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో నివసించే తన సోదరి కె.నమ్రత(57) ఈ నెల 4వ తేదీన ఉదయం 10 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదని విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొన్నారు. సతీష్(35), సత్యనారాయణ(45), కుమారి(45) అనే ముగ్గురు వ్యక్తులపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కబ్జాకోరుల నుండి పట్టా భూమిని కాపాడాలి...

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధిత మహిళలు**

**నాగర్ కర్నూల్ జూన్ 15 (స్కైన్యూస్)** జిల్లాలోని ఉరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామ శివారులో సర్వేనెంబర్ 331 /ఇ పరిధిలో ఉన్న తమ పట్టా భూములను పాలిపట్టాదారులు వారి బంధువులు కబ్జా చేస్తున్నారని వారి నుండి తమ పట్టా భూమిని కాపాడి తమకు అప్పగించాలని బాధిత మహిళలు జ్యోతి భార్గవి భారతి డిమాండ్ చేశారు సోమవారం ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చట్టబద్ధమైన పట్టాదారులమని కశాబ్దాలుగా సంబంధిత భూమిలో వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న తమను కొందరు వ్యక్తులు ఉద్దేశ్యం పూర్వకంగా కుట్రలు చేస్తూ తమ భూములపై హక్కులు చలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పట్టా భూముల్లో వ్యవసాయ సాగు చేస్తున్న పంటలను ధ్వంసం చేయడమే కాక అక్రమంగా కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు ఇప్పటికే సర్వే అధికారులు పంచనామా నిర్వహించిన ఎలాంటి పరిష్కారం చూపడం లేదని అన్నారు కోర్టు కేసులో ఉన్నప్పటికీ సంబంధిత పత్రాలు కోర్టు అంశాలను పరిగణలోకి తీసుకోకుండా భూములను ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

మహిళలమైన తమను మానసికంగా వేధిస్తూ భూముల వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్న వారిపై రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ పట్టా భూముల పై సమగ్ర విచారణ జరిపించి తమకు అప్పగించి కబ్జాకోరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తమ మామ అర్జున్ రెడ్డి తో కొనుగోలు చేసిన భూమిని తమ భర్తల రిజిస్ట్రేషన్ అయిన తర్వాత తాము హద్దులు ఏర్పాటు చేసుకొని అజయ్ కుమార్ శివకుమార్ పేరులో చేసుకోవడం జరిగిందని ప్రస్తుతం పాలివారు వచ్చి తాము వేసుకున్న పంటలను ధ్వంసం చేస్తున్నారని తెలిపారు మాతృభూమి సంస్థ జాతీయ అధ్యక్షుడు మహేంద్ర సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రమాకాంత్ డెంటల్ డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్ రిటైర్డ్ టీచర్ నోముల కృష్ణయ్య మహేంద్ర సంఘం జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు వెంకటమ్మ ఆమె కుమారులు అజయ్ కుమార్ శివకుమార్ అందరూ కలిసి పంటలను ధ్వంసం చేశారని వివరించారు

# గద్వాలలో భారీ దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు...

## ఇద్దరు నిందితుల అరెస్ట్, నగదుతో పాటు 60 తులలా వెండి, 9 తులాల బంగారం స్వాధీనం

**జోగులాంబ గద్వాల, జూన్ 15(స్కై న్యూస్):** గద్వాల పట్టణంలో ఇటీవల జరిగిన ఒక భారీ దొంగతనం కేసును స్థానిక పోలీసులు అత్యంత ప్రతిభావంతంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియా సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని ఒక తాళం వేసిన ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 7,000 నగదుతో పాటు 60 తులాల వెండి, 9 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

**జోరుగా తిరుగుతూ రెక్కీ.. ఆపై దొంగతనం:**
పోలీసుల వివరాల ప్రకారం నిందితుల్లో ఒకరైన మహబూబ్ వెల్డింగ్ పని చేస్తుండగా, మరొకరు మేస్త్రీగా పని చేసేవారు. వీరిద్దరికీ వచ్చే సంపాదన సరిపోకపోవడంతో విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు తెరలేపారు. ఈ క్రమంలో గద్వాల పట్టణంలోని భీమ్ నగర్ పరిసరాల్లో బైక్‌పై తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను గమనించారు. పథకం ప్రకారం జూన్ 10, 2026 ఉదయం సమయంలో ఒక తాళం వేసిన ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదును దొంగిలించారు. ఆ వస్తువులను అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తుండగా పోలీసులకు చిక్కారు.

**నిందితుడి వివరాలు:**
ఏ 1: మహబూబు (వయస్సు 19 సంవత్సరాలు), వృత్తి: వెల్డింగ్ పని, నివాసం: చెనుగోనిపల్లి గ్రామం, గద్వాల మండలం.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**
9 తులాల బంగారం (పొడవైన గొలుసు, మంగళసూత్రం, జంట జుంకాలు, చెవి రింగులు, సైడ్ ఇయర్ రింగ్స్, చిన్న పిల్లల ఉంగరం, పెద్ద ఉంగరం, ముక్కు పుల్ల).60 తులాల వెండి.రూ. 7,000 నగదు.దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ (బైక్).

**పోలీసుల చాకచక్యం -- ఎస్పీ అభినందనలు:**
జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కె. శ్రీనివాస రావుఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ మరియు గద్వాల డీఎస్పీ గారి పర్యవేక్షణలో గద్వాల సిఐ శ్రీ శ్రీను, కళ్యాణ్ ఎస్సై ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సిసి కెమెరాల దృశ్యాలు, సాంకేతిక నైపుణ్యం ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు జూన్ 15, 2026 (ఈరోజు) ఉదయం



గద్వాల పట్టణ శివారులోని చెనుగోనిపల్లి వెళ్లే రహదారి వద్ద బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం ఉదంతం వెలుగుచూసింది.కేసును కేవలం 5 రోజుల్లోనే కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన గద్వాల సిఐ శ్రీను, కళ్యాణ్ ఎస్సై, మరియు పోలీస్ సిబ్బంది (ఇంద్రయ్య, కిరణ్, రామకృష్ణ) లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## రేగడి దోస్వాడలో రూ.40 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**రంగారెడ్డి జిల్లా జూన్ 15, ( స్కై న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం రేగడి దోస్వాడ గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న వీధి కుక్కల తరలింపు



**జోగులాంబ గద్వాల, జూన్ 15(స్కై న్యూస్):** బహిరంగ ప్రదేశాలు, వీధుల్లో సంచరించే కుక్కలను అక్కడి నుంచి తరలించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం గద్వాల మున్సిపాలిటి పరిధిలోని భీంనగర్ లో 16వార్డు కౌన్సిలర్ వేదావతి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్, పశుసంవర్ధక శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాలనీలో సంచరిస్తున్న వీధి కుక్కలను ప్రత్యేక సిబ్బంది సహాయంతో సురక్షితంగా నిర్బంధించి, స్థానిక పశువుల ఆసుపత్రికి తరలించారు.?అక్కడ వైద్యుల పర్యవేక్షణలో వాటికి సంతాన నియంత్రణ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. శస్త్రచికిత్సల అనంతరం వీటికి యాంటీ-రేబిస్ టీకాలు కూడా వేయనున్నారు. వార్డులలో కుక్కల సంఖ్యను అదుపు చేయడంతో పాటు, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకే ఈ డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఆపరేషన్లు పూర్తయిన తర్వాత, కోలుకున్న కుక్కలను తిరిగి యథాస్థానంలోనే వదిలిపెడతామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు...

## విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టిసారించాలి.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

**జోగులాంబ గద్వాల, జూన్ 15 (స్కై న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలు అడిగారు. పాఠశాలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన కమిటీని విద్యార్థులతో ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయించాలన్నారు. తరగతి గదులతో పాటు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, తదితర సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు వెనుకబడ్డ సబ్జెక్టుల్లో ప్రత్యేక దృష్టి సారిస్తే పదవ తరగతిలో మంచి



మార్కులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. గతేడాది టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకంటే ఈ విద్యా సంవత్సరంలో ప్రస్తుత విద్యార్థులు బాగా చదివి ఇంకా ఎక్కువ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. సెలవులను ఎలా సద్వినియోగం చేసుకున్నారని, సమ్మర్ స్పెషల్ తరగతులకు ఎంతమంది హాజరయ్యారని అడిగారు. విద్యార్థులకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేయడం జరిగిందని, త్వరలోనే ఏకరూప దుస్తులను కూడా ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## అమావాస్య సందర్భంగా పిల్లిగుండ్ల ముడుపుల ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు

**జోగులాంబ గద్వాల, జూన్ 15 (స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని ఏడవ వార్డ్ లో వెలసిన పిల్లిగుండ్ల ముడుపుల ఆంజనేయస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించారు.అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటూ స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ జి.



వేణుగోపాల్ ఆలయానికి విచ్చేసి ముడుపుల ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. మధ్యాహ్నం అన్నప్రసాదం నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం , ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గద్వాల ఎమ్మెల్యే

**జోగులాంబ గద్వాల, జూన్ 15 (స్కై న్యూస్):** హైదరాబాద్ నందు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నందు ప్రజల బాధను తన బాధగా భావించే నాయకుడు అభివృద్ధిని తన లక్ష్యంగా చేసుకున్న పరిపాలకుడు అలుపెరగని శ్రమకు ప్రతిరూపం సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పోరాడే యోధుడు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మర్యాదపూర్వ కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి



హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజా సేవలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకున్నారు.

## షాద్‌నగర్ కీర్తిని జాతీయ స్థాయిలో చాటుతున్న భవ్య తేజిని

**రంగారెడ్డి జిల్లా జూన్ 15, ( స్కై న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు గ్రామానికి చెందిన యువ బాక్సర్ భవ్య తేజిని జాతీయ స్థాయిలో రాణిస్తూ షాద్‌నగర్‌కు కీర్తి తీసుకొస్తోంది ఇటీవల అండర్-14 నేషనల్ బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన ఆమెకు కాంగ్రెస్ నాయకుడు కేకే కృష్ణ రూ.20 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందించగా, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన



కృష్ణారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 24వ వార్షికోత్సవ వేడుకలు

**భూత భవిష్య త్తు కాలంలో ఉన్నవాడే దేవాదిదేవుడు: అని దైవజనులుజాన్ మంగాచార్యులు అన్నారు.**

**చిన్న చింతకుంట జూన్ 15 (స్కై న్యూస్);** చిన్నచింతకుంట మండలకేంద్రంలో యం. బి. సీయోను చర్చ్ 24వ వార్షికోత్సవాన్నీ పురస్కరించుకొని చివరి రోజు రాత్రి యం ఎస్ గార్డెన్ పంక్షన్ హాల్ లో రేవా ఎస్ ఏ, గిద్యోను పాస్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్యసందేశకులు బిషప్ జాన్ మంగచార్యులు, ఏలూరు వారు దైవవాక్యంను భోదించారు.ఉమ్మడి జిల్లా లోని క్రిస్టియన్ పాస్టర్లుకు ఆర్థిక సహాయం చేశారు. వార్షికోత్సవ ఉత్సవాలకు విశ్వాసుబిలు పాస్టర్స్, సంఘంలోని స్త్రీ పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఎం బి, సీయోను



చర్చి నిర్వాహకులు చైర్మన్ రెవ.జి.మోషే , సెక్రటరీ జి. యోన, ఎస్. ఆనంద్, జి. ఫిలోగు, యాకోబు, ప్రతాప్, ఎల్. ఎం. సుందర్, మలాగర్, శేఖర్,ప్రవీణ్ ఆధ్వర్యంలో భక్తిగీతాలు ఆలపించి, పాల్గొన్న వారందరికీ ఆశీర్వాద బోజనంఇచ్చారు.

## భక్తుల రద్దీతో శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం

**జోగులాంబ గద్వాల, జూన్ 15 (స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచి భక్తుల రద్దీ పెరగడంతో దేవాదాయ శాఖ అధికారులు



ఏర్పాట్లను చేశారు.ప్రతి అమావాస్య రోజు పెబ్బేరు గ్రామానికి చెందిన భాగవత భాగవతర్ ఆంజనేయులు, హార్మోనిస్టు కృష్ణయ్య, తబలిస్ట్ జడలయ్య ఆధ్వర్యంలో హరికథ గానం గావిస్తారు. రాష్ట్ర సమాచార సాంస్కృతి కల సహకారంతో చేపడుతున్నారు.దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది. దేవాలయానికి వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్, రాత్రి శివ శివాని హై స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న శాంతినగర్ సిఐ ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని అమావాస్య సందర్భంగా సోమవారం అలంపూర్ నియోజకవర్గ శాంతినగర్ సిఐ శంకర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,అర్చకులు రవిఆచారి స్వాధరంగా స్వాగతం పలికారు.దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు చేశారు.చింతలముని గుడి పక్కన ఉన్నవిష్ణు మూర్తులను దర్శించుకున్నారు.అనంతరం సీఐ శంకర్ దంపతులకు స్వామివారి శేష వస్త్రం చిత్రపటం బహుకరించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి లో ఘనంగా పూజలు

**జోగులాంబ గద్వాల, జూన్ 15 ( స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయ ఈవో పురంధర్ కుమార్ అర్చకులు సందీప్ ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.



వార్తాతరంగాలు

మంగళవారం 16 జూన్ 2026

## వంట ఏజెన్సీ తొలగింపు పై ఫిర్యాదు

**నాగర్ కర్నూల్ జూన్ 15 (స్కైన్యూస్)** జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ యుపిఎస్ పాఠశాలలో గత 15 సంవత్సరాలుగా వంట మాతాలుగా పనిచేస్తున్న ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే పాఠశాల ప్రిన్సిపాల్ అక్రమంగా తీర్మానం చేయడం దారుణమని వెంటనే విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని బాధితులు అలివేల ఇందిరమ్మ కోరారు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తూ ముందుకు సాగుతున్న తమను పాఠశాల ప్రారంభం మొదటి రోజున ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా వార్డు కౌన్సిలర్ సింధు పాఠశాల హెడ్మాస్టర్ శేఖర్ మరియు ఏపిపిసి చైర్మన్ సాయి లత తీర్మానం చేయడం దారుణమని మండిపడ్డారు ఉద్దేశపూర్వకంగానే తమను తొలగించారని తాము ఎలాంటి పొరపాటు చేయలేదని విచారణ జరిపించి తమకు వంట ఏజెన్సీని అప్పగించాలని కోరారు

## ఆర్యవైశ్య యువజన సంఘం ఎన్నిక



**నాగర్ కర్నూల్ జూన్ 15 (స్కైన్యూస్)** పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీని పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు బిల్ల కంటి హరిబాబు ఆధ్వర్యంలో నియామకం చేపట్టారు పట్టణ ఆర్యవైశ్య యువజన అధ్యక్షులుగా మిడిదొడ్డి నరేష్ ప్రధాన కార్యదర్శిగా అల్లంపల్లి వాసు బాబు కోశాధికారి కందికొండ రాఘవేందర్ లను నియమిస్తూ పట్టణ అధ్యక్షుడు వారిని సన్మానించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మిడిదొడ్డి నరేష్ కార్యదర్శి అల్లంపల్లి వాసు బాబు లు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుడు తమపై నమ్మకంతో యువజన అధ్యక్ష కార్యదర్శులు బాధ్యతలను అప్పగించడం జరిగిందని పట్టణ ఆర్యవైశ్య కమిటీ ఇచ్చే పిలుపులను సేవా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. వాసవి మాత కరుణాకటాక్షాలతో పట్టణంలోని ఆర్యవైశ్య యువతను చైతన్యం చేస్తూ ఐక్యంతో ముందుకు సాగుతామని అన్నారు త్వరలోనే పట్టణ యువజన కమిటీని పూర్తిస్థాయిలో నియమించి విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు


## గ్రామపంచాయతీ కార్మికుల కు జీతాలు పెంచాలి..




**చిన్న చింతకుంట జూన్ 15 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ల ధర్నా నిర్వహించడం జరిగింది. సోమవారం మండల కేంద్రంలోని గ్రామాలనుంచి గ్రామపంచాయతీ వర్కర్లందరూ తమ పెండింగ్ వేతనాలు అమలు చేయాలని 6 జీవ ప్రకారం కార్మికులకు డ్రస్సులు గ్లౌజు నూనెలు సబ్బులు అందజేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు జేఎన్ దేవదానం డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో లక్ష్మీనరసింహ ఎంపీవో శ్యామసుందర్ రెడ్డి కి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. వినతి పత్రమును జిల్లా కలెక్టర్ కి పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షు కోళ్ల వెంకటన్న తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ కొండన్న గ్రామపంచాయతీ కార్మికులు కొండన్న బలరాం అనిల్ కరుణాకర్ పార్వతన్ కరుణాకర్ చిన్న తాండూరు శీను గూడూరు శ్రీను అనిల్ తదితరులు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయడం జరిగింది.

## సంపద కంటే విద్య గొప్పది


**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**



**రంగారెడ్డి జిల్లా జూన్ 15, ( స్కై న్యూస్ ) :** పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా లింగారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు సందర్శించారు పాఠశాల సమస్యలను పరిశీలించి, మరమ్మతులు చేపట్టాలని గ్రామ సర్పంచ్‌కు సూచించారు అనంతరం విద్యార్థులతో మమేకమై బ్లాక్‌బోర్డుపై స్వయంగా పాఠాలు బోధించి స్ఫూర్తినిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద కంటే విద్య గొప్పదన్నారు దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుంది అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే. శంకర్, ఉపాధ్యాయులు తిరుమలయ్య, కందూరి అంజయ్య, వెంకటేష్ గౌడ్, బి. నర్సింలు, జి. జంగయ్య, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంపై మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ ఆకస్మిక తనిఖీలు




**రంగారెడ్డి జిల్లా జూన్ 15, ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ అధికారులకు ఆదేశించారు సోమవారం తెల్లవారుజామున 4:30 గంటలకే పలు కాలనీల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా అడ్డంకులను వెంటనే తొలగించాలని సూచించారు ప్రజలు కూడా చెత్తను డ్రైనేజీల్లో వేయకుండా సహకరించాలని కోరారు. కీర్తి వెంచర్ సహా పలు ప్రాంతాల్లోని డ్రైనేజీ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.

# విద్యా హక్కును పకడ్బందీగా అమలు చేయాలి...

**పాఠశాలలను మూసివేస్తే సహించేది లేదు**

**ఇంద్రకల్ లో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలి**



**నాగర్ కర్నూల్ జూన్ 15 (స్కై న్యూస్)** జిల్లాలోని పలు ప్రాంతాలలో నెలకొల్పుతున్న ప్రైవేటు పాఠశాలలలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలను మూసివేసేందుకు జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టేందుకు బీఎస్పీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా జోన్ ఇంచార్జ్ పృథ్వీరాజ్ పార్లమెంటు ఇంచార్జ్ కళ్యాణ్ హెచ్చరించారు సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్యను అందించేందుకు తీసుకువచ్చిన విద్య హక్కు చట్టం నేడు పాలకుల నిర్లక్ష్యం వల్ల నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలని చట్టంలో పొందుపరిచిన అమలు కావడం లేదని విమర్శించారు ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి అధికారులు ప్రైవేటు పాఠశాలలపై తనిఖీలు చేసి పకడ్బందీగా చట్టాన్ని అమలు చేయాలని కోరారు. జిల్లాలోని ఇంద్రకల్ గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో నూతన తరగతి గదులను నిర్మించాలని పాత భవనం శిథిలావస్థకు చేరుకున్న సందర్భంలో తరగతులు నిర్వహించడం కష్టంగా మారిందని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా వెంటనే నూతన భవనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని వాటిలో నాలుగువేల ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే ఉంచి మిగిలిన వాటిని మూసివేస్తామని పేర్కొనడం దారుణమని మండిపడ్డారు ప్రభుత్వ పాఠశాలల మూసివేత పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమేనని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బంకల దాస్ నాయకులు శంకర ఆంజనేయులు మధు బాలరాజు నాగరాజు బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం...

**వాసవి మాత సేవలో ముందుకు రావాలి**

**పట్టణ ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు బాదం సునీత**



**నాగర్ కర్నూల్ జూన్ 15( స్కై న్యూస్)** పేద ఆర్యవైశ్యులకు పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అండగా నిలుస్తుందని వాసవి మాత స్ఫూర్తితో మహిళా ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలతో పాటు అమ్మవారి కృపకు పాత్రులయ్యేలా పాటుపడాలని పట్టణ ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు బాదం సునిత కోరారు పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు ఆమెను నియమిస్తూ దంపతులు బాదం సునీత నరేందర్ ను సన్మానించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ గా పట్టణంలోని కొంతమంది మహిళలకు సహాయ సహకారాలు అందించడం జరిగిందని రాబోయే రోజులలో మహిళా అధ్యక్షురాలుగా పట్టణంలోని పేద ఆర్యవైశ్య మహిళలకు చేయూతనివ్వడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో కూడా తన వంతు కృషి చేస్తానని వివరించారు. ఆత్మగౌరవానికి వాసవి మాత చేసిన ప్రాణ త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని పట్టణ ఆర్యవైశ్య మహిళల కోసం నిరంతరం పనిచేస్తానని ఎవరు ఏ సమస్య వచ్చిన తమను సంప్రదించవచ్చు అని కోరారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పట్టణ ఆర్యవైశ్య మహిళా కమిటీని త్వరలో పూర్తి చేస్తామని అందుకు పట్టణ ఆర్యవైశ్య మహిళలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆకుతోట మధుమోహన్ డివి నారాయణ నరేష్ ప్రమోద్ వాసు పాండు నరేష్ రాజేష్ రామ్మోహన్ నరేష్ సురేష్ శేఖర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమానికే మెరుగైన విద్యుత్ సరఫరా..

**ఇక్కట్లను తొలగించేందుకే గోదం ఏర్పాటు**

**విద్యుత్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శివాజీ**

**నాగర్ కర్నూల్ జూన్ 15 (స్కైన్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ సిఎండి ఆదేశాల మేరకు రైతులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ప్రాజెక్టు డైరెక్టర్ శివాజీ తెలిపారు సోమవారం జిల్లా కేంద్రంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాతావరణం లో వస్తున్న మార్పులను తుఫానులు ఈదురుగాలులను దృష్టిలో ఉంచుకొని రైతులకు మెరుగైన విద్యుత్ అందించేందుకు ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం జరుగుతుందని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ని కూడా వినియోగిస్తున్నట్లు వివరించారు. గతంలో వినియోగదారులకు కావలసిన మెటీరియల్ ఇక్కడ అందుబాటులో లేకపోవడం జరిగేదని మహబూబ్ నగర్ లేదా నల్లగొండ ప్రాంతాల నుండి తరలించవలసిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తిదారుల నుండి నేరుగా జిల్లా కేంద్రంలోని గోదాముకు తరలించి రైతులకు అన్ని పరికరాలు అందుబాటులో ఉండే విధంగా పూర్తి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. లో వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు రైతుల కోరికల మేరకు ప్రజల సమస్యల మీదకు ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయడం జరుగుతుందని వీటి సామాగ్రి మొత్తం జిల్లా కేంద్రంలోని నిలువ ఉందని వివరించారు. సిబ్బంది రక్షణను దృష్టిలో ఉంచుకొని భద్రత జాకెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో ఎస్ ఈ నరసింహారెడ్డి డీఈ శ్రీధర్ శెట్టి తోపాటు పలువురు పాల్గొన్నారు




## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి మరో ముందడుగు





**రంగారెడ్డి జిల్లా జూన్ 15 ( స్కై న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రజల తాగునీటి, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌ను కలిసి చర్చించారు ఈ సందర్భంగా రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదిత్యనాథ్ దాస్ సూచించారు పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్నందున ప్రత్యేక జీవో అవసరం లేదని స్పష్టం చేశారు జిల్లా కలెక్టర్‌తో చర్చించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు షాద్‌నగర్ ప్రజల తాగునీటి, సాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు ఏఎంసీ డైరెక్టర్ టి. కర్ణాకర్, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ పాల్గొన్నారు.

## 1వ వార్డులో బోర్ మోటార్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్



**రంగారెడ్డి జిల్లా జూన్ 15 ( స్కై న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ 1వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గౌస్ జానీ, ఇర్ఫాన్ ఖాన్, మున్సిపల్ ఏఈ ఇలియాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహన సదస్సు



**రంగారెడ్డి జిల్లా జూన్ 15 ( స్కై న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని వెల్జర్ల గ్రామం, రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతులు, డీలర్లు, వాలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు పారదర్శకంగా, సకాలంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు రైతుల సందేహాల నివృత్తి కోసం 1800–233–1571 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు ప్రతి డీలర్ షాపు వద్ద ఇద్దరు, ప్రతి గ్రామంలో ముగ్గురు వాలంటీర్లను నియమించి రైతులకు సహాయం అందిస్తామని తెలిపారు కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్, మహేందర్, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ ఐ ఆర్ అవగాహన సమావేశం




**రంగారెడ్డి జిల్లా జూన్ 15 ( స్కై న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని కుంట్ల రాంరెడ్డి గార్డెన్‌లో బుధవారం (జూన్ 17) ఉదయం 9 గంటలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఎస్ ఐ ఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కోడారు.

# రోడ్డు కోసం రోడెక్కిన పార్టీలు

**కోటకొండ నుంచి పేట వరకు పాదయాత్ర**

**నారాయణపేట జూన్ 15: (స్కైన్యూస్)** అప్పక్ పల్లి – కోటకొండ –కోయిలకొండ మధ్యన అసంపూర్తిగా మిగిలిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్,సిపిఎం,బీఎస్పీ,టి ఆర్ ఎస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం కోటకొండ నుంచి నారాయణపేట వర కు పాదయాత్ర నిర్వహించా రు. ఈ పాదయాత్ర కోటకొండ సెంటర్ లోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ప్రారంభ సభకు మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం హన్మేష్ మాట్లాడుతూ. ఈ రోడ్డును పూర్తి చేయడంలో ప్రభుత్వంగా నిర్లక్ష్యం వహి స్తునందన్నారు.ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించిన రోడ్డు ప్రభుత్వం మారిపోయి కొత్త ప్రభుత్వం వచ్చినా కూడా పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదనీ అన్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే జవాబు చెప్పాల్సి న అవసరం ఉంది అన్నారు. రోడ్డు అసంపూర్తిగా మిగిలి పోవడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు చదువులు కొనసాగించడం ఇబ్బందిగా ఉందనీ అన్నారు ఇక్కడ నుంచి మహబూబ్నగర్, నారాయణ పేట వెళ్లె వ్యాపా రస్తులైన, విద్యార్థులైన వేరే ఉపాధి వెతుక్కునే యువకు లైన



ఉద్యోగస్తులకైన చాలా ఇబ్బందిగా మారింది అన్నా రు ఆర్టీసీ వాళ్లు బస్సు నడ పాలి అంటే ఈ ప్రాంతం నుండి వచ్చే ఆదాయం కంటే బస్సు రిపేర్ కి ఎక్కువ ఖర్చు అవుతున్నది అందుకే బస్సు లు నడపడం లేదని అంటు న్నారు. ఏ ప్రాంతమైన అభి వృద్ధి చెందాలంటే ఆ ప్రాంతం లో రవాణా సౌకర్యాలు నీళ్లు ముఖ్యమైనవి కానీ ఇవి కల్పించడంలో గత ప్రభు త్వాలు నేటి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయనీ అన్నారు. గత అసెంబ్లీ ఎన్ని కల్లో అన్ని పార్టీలు రోడ్డు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చాయి హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా కూడా వాటిని పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదు అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అయినా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ఎంపీ డీకే అరుణ అయినా ఈ రోడ్డుని పూర్తిచేసే అవకాశం ఉన్నది కానీ వాళ్లు నిర్లక్ష్యంగా ఉంటూ ప్రజలపై రాజకీ యాలు చేస్తున్నారనీ అన్నా రు. వాళ్లు చిత్తశుద్ధితో వెంట నే రోడ్డు పూర్తి చేసి ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. లేనిచో ఈ ప్రాంతం లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. అనంతరం జిల్లా కలె క్టర్ కు వినతి పత్రం సమర్పిం చారు.ఈ పాదయాత్రలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము, తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివ వీరన్న, జిల్లా అధ్యక్షులు కృష్ణ, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగల శ్రీనివాస్, మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు. కోటకొండా మాజీ ఎంపీటీసీ లు సునీత, సరళ, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు జయ, బోయిన్ పల్లి రాము, యాదగిరి, బి.నరసింహ పి.రామకృష్ణ, కొండ నరసిములు, చెన్నారెడ్డి, డివిజన్ నాయకులు హాజీ, ఎదిరింటి నర్సింలు, ప్రతాప్, వెంకట్రములు, అంజి, బాలకృష్ణ, ప్రశాంత్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో సంపర్క్ అభియాన్ నిర్వహించిన నామాజీ



**నారాయణపేట జూన్ 15: (స్కై న్యూస్)**ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ సుపరిపాలనకు 12 యెండ్ల పూర్తి చెసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమెరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సమాజ ప్రతిష్ఠిత వ్యక్తుల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భగంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలోపాల్గొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రం లో శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ తండ్రి జనసంఘ్ సభ్యులు, రామభక్తులు యజ్ఞ నారాయణపురోహిత్,ఎస్ఎస్ఎస్ సమాజ అధ్యక్షుడు దేవదత్ డగే పలువురు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ విక్సిత్ భారత్ గురించి, కేంద్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని రాష్ట్రాలు సమానమనీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ముందుకుతీసుకెళుతున్నారని అన్నారు.దేశ హితం కోసం దేశాన్ని విశ్వ గురుగా నిలబెట్టేందుకు ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సత్య రఘుపాల్ మిడియా కన్వినార్ కిరణ్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి 20 ఫిర్యాదులు



**నారాయణపేట జూన్ 15( స్కై న్యూస్):**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మక్తల్ మున్సిపల్ కమిషనర్ ఎస్సీ హాస్టల్ తనిఖీ చేయాలని ఆదేశించారు. స్కూల్స్, రెసిడెన్షియల్ హాస్టల్, కళాశాల లు ప్రారంభం అయినందున వాటిని తనిఖీ చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఆహార నాణ్యత పై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. సర్ స్టార్ట్ అవుతున్నది న్యూ రోల్ నమోదు తయారు చేయాలన్నారు. బిఎల్ఓ లకు సంబంధించిన శిక్షణ ఇవ్వాలన్నారు. వీఐపీ లిస్టు తయారు చేయాలని, హౌసింగ్ రివ్యూ నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తండ్రులు దైవస్వ రూపులు

**జడ్జి వింధ్యా నాయక్**

**నారాయణపేటజూన్15(స్కైన్యూస్):**తల్లిదండ్రులు దైవ స్వరూపాలనీ నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు.తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులను వారి పిల్లలు గౌరవించాలని, తల్లిదండ్రులు భగవత్ స్వరూపులని, వారిని సేవించుకోవడం మన అదృష్టమని తెలిపారు. నేటి సమాజంలో ఉమ్మడి కుటుం బ వ్యవస్థకు ప్రాముఖ్యత తగ్గిపోతుందని ఉమ్మడి కుటుంబానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు, కానీ ఈ రోజుల్లో అందరూ ఉమ్మడి కుటుంబా నికి దూరమవుతున్నారని తెలిపారు.వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ, బాగో గులు, మెయింటెనెన్స్, మందులు, ఆహార అవసరా లను, ఇంట్లో




ప్రశాంతత సరైన సపోర్ట్ ఇచ్చి కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ రోజుల్లో మనుషులకు ఇవ్వాల్సిన సమయాన్ని టీవీలు, ఫోన్లకు కేటాయిస్తూ వృద్ధుల ను వృద్ధాశ్రమాల్లో వదిలివే స్తున్నారని, వారు కూడా వృద్ధులు అవుతారని, కుటుంబ సభ్యులు కలిసి మెలిసి వృద్ధులకు సమయం కేటాయించి, వారి మనసును బాధపెట్టకుండా చూసుకోవా లని సూచించారు. ఆస్తులు రాయించుకున్న తర్వాత వృద్ధులను హింసించడం, నిరాదరణకు గురిచేయడం, రోడ్లపై వదిలివేయడం వంటి ఘటనలు జరిగితే, బాధిత వృద్ధులు కోర్టును ఆశ్రయించి కేసు వేస్తే, తల్లిదండ్రుల సంరక్షణ,పోషణచట్టం-2007 ప్రకారం ఆ ఆస్తులు తిరిగి వృద్ధులకే దక్కుతాయి" అని స్పష్టం చేశారు. వృద్ధులకు ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ట్రోల్ ఫ్రీ నెంబర్ 15100 సంప్రదించాలని, ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనో జ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి మురళీధర్, సీనియర్ న్యాయవాది రఘువీర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం వారికి న్యాయ పరంగా లభించే చట్టాల గురించి వివరించారు.చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మి పతి గౌడ్ ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు జాగ్రతి కమిటీ సభ్యులు కాలప్ప, కుర్మన్న, నారాయణపేట బార్ అసోసియేషన్ న్యాయ వాదులు, కోర్టు, లోక్ అదాలత్ సిబ్బంది, పోలీసులు, వయోవృద్ధులు, మహిళలు, కక్షిదారులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ వసతి గృహాలపై దృష్టి సారించాలి...

**ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ మహేష్.**

**నాగర్ కర్నూల్ జూన్ 15 (స్కైన్యూస్)** సమస్యల సుడిగుండంలో చిక్కుకుంటున్న ఎస్సీ సంక్షేమ వసతి గృహాల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వాటిని పరిష్కరించాలని ఎం ఎస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ బుక్కపురం మహేష్ డిమాండ్ చేశారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ డైరెక్టర్



ఉమాపతిని కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలు సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్న క్షేత్రస్థాయిలో ఎస్టీ విద్యార్థులు కనీసం మౌలిక సదుపాయాలు లేక వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సరిపడినన్ని మరుగుదొడ్లు లేకపోవడం తాగు నీటి సమస్య ఉండటం దారుణం అన్నారు విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించడం లేదని కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించవలసిన డేట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు స్కాలర్షిప్లు మరియు ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని ఖాళీగా ఉన్న వార్డెన్ మరియు కేర్ టేకర్ ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలో కన్నా విద్యా సాధికారత ప్రకటనకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సౌకర్యాలను మెరుగుపరిచి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు జిల్లా ఉన్నత అధికారులు సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించి శభాష్లను గుద్ద ప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి...

**ప్రజావాణికి 55 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జోగులాంబ గద్వాల, జూన్ 15 (స్కై న్యూస్):**ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులలొ 32 శాతం పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావులతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ వారం ప్రజావాణికి మొత్తం 55 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ లొ నమోదు చేయడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సంబంధిత వెబ్ సైట్ నుంచి ఫిర్యాదులను తీసుకొని పరిష్కరించాల్సి ఉందన్నారు. సర్వే, రెవెన్యూ, హౌసింగ్, పంచాయతీరాజ్, మున్సిపల్, డిఆర్డిఎ, విద్యుత్ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజావాణి ఆర్జీలు రావడం జరిగిందని, సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైనందున మండలాల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థలను సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా కనీసం 20 శాతం ప్రవేశాలు జరిగేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారులందరూ ప్రభుత్వ





విద్యాసంస్థల్లోనే చేరేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడం జరిగిందని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ముందుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అంతకుముందు హైదరాబాదు నుంచి వచ్చిన ప్రజావాణి సమన్వయకర్త సహదేవ్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజావాణి దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించకుంటే సంబంధిత శాఖల నుంచి ఆర్జీలను కలెక్టర్, రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజావాణిపై జిల్లా నుంచి ముగ్గురు అధికారులకు శిక్షణ ఇచ్చారని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రెవిన్యూ శాఖలో అత్యధికంగా ఆర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, భూ సమస్యలను ఎలాంటి ఇబ్బందులు రాకుండా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం ప్రజావాణిని రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నారని రాబోవు రోజుల్లో మండల స్థాయిలోనూ నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, జూన్ 15 (స్కై న్యూస్):** అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయిజ మండలానికి చెందిన 137 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే విజయుడు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, కౌన్సిలర్లు, అయిజ మండల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ శాఖ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాపూజీ నగర్ లో సెల్ టవర్ అనుమతులు రద్దు చేయాలి

**కలెక్టర్ అంకిత్ కి వినతి పత్రం అందజేసిన నివాసులు**

**పాల్వంచ జూన్ 15( స్కై న్యూస్):**బాపూజీ నగర్ నివాస సముదాయల మధ్య నిర్మించ తలపెట్టిన సెల్ టవర్ అనుమతులను రద్దు చేయలని నిర్మాణం నిలుపుదలచేయాలని కోరుతూ బాపూజీ నగర్ పాల్వంచ నివాసులు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. బాపూజి నగర్ 2 వ లైన్ లో ఇంటి నెంబర్ 20/6/92 ఇంటి ఓనర్ రాంబాబు హాస్టల్ వార్డెన్ ఇంటి పై జి ప్లస్ టు లో ఎయిర్టెల్ టవర్ నిర్మించాలని నిర్మాణం చేపట్టినారు .చుట్టు పక్కల వాల్లు వెళ్ళి అడిగినప్పుడు హౌస్ ఓనర్ నేను సెల్ టవర్ నిర్మించటం లేదు. సోలార్ పెట్టుకుంటున్నాను అని చెప్పుకుంటు జిం2 పైన నిర్మాణం పూర్తి చేసినాడు అతని ఇంటి పొడవు 68" ఇంటి వెడల్పు



22" రోడ్డు ప్రక్కన నివాస సముదాయల మధ్య టవర్ నిర్మించటం వలన రేడియేషన్ విడుదలై, వివిద వ్యాధులు కాన్సర్ వచ్చే ప్రమాదం ఉండటం వలన నిర్మాణ అనుమతులు



రద్దు చేయాలని నిర్మాణాన్ని ఆపాలని బాపూజీ నగర్ వాసులు విన్నవించు కుంటు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపూజీ నగర్ ప్రజలు పాల్గొన్నారు

## పేదల తిరుపతి గా కురుమూర్తి స్వామి ప్రతి అమావాస్యతో జన సందేహంనిండి ఉంటుంది



**ఆత్మకూర్జున్ 15( స్కై న్యూస్)** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం మహబూబ్నగర్ జిల్లా అమ్మపురంలో వెలసిన కురుమూర్తి స్వామి కురుమూర్తి కొండలలోని దేవతాద్రి పై కొలువైన స్వామి వారు తొలుత ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహ దర్శనం కాస్త ముందుకెళ్తే కొండపైకి మెట్ల మార్గం ఏడాదిలోని రోజులకు చిహ్నంగా 365 మెట్లు మార్గంలో హనుమాన్ చెన్నకేశవస్వామి దర్శనం ఉద్దాల మండపం లో స్వామి వారు పాదుకలు కాంచన గృహంలో కురుమూర్తి స్వామి అభయ ప్రదానం కొండరాల్లో నడుమ స్వయంభుగా వెలసిన స్వామి కురుమూర్తి రాయుడు ఈ స్వామి కోరమీశాలతో శంకరాచక్రదృఢయన స్వామి దర్శనం మెట్ల దారిలో వెళ్తే శ్రీ మహాలక్ష్మి భూదేవి దర్శనం అమావాస్య రోజుల్లో కొండపై భక్తజన సందోహంమధ్య ఈ కురుమూర్తి గట్టులో కార్తీకమాసంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు పేదల తిరుపతిగా పేరుగాంచిన అందుకే భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి అమావాస్య రోజు రాత్రంతా జాగారం చేసి ఇక్కడ ఒక రోజు నైట్ అంతా ఉండి వాళ్లు మొక్కలు చెల్లించుకొని మరుసటి రోజు ఇంటికి వెళ్లిపోతారు ఈ కురుమూర్తి స్వామిని నమ్మినవారికి కొంగుబంగారమే అని ప్రతి ఒక్కరు అంటారు తాత ముత్తాతల కెళ్ళి ఈ ఆచారం ప్రతి ఒక్కరి ఇంట్లో కొనసాగుకుంట వస్తుందిఅందుకే ఈ కురుమూర్తి జాతరను పేదల తిరుపతి అని కూడా పిలుస్తారు

## రక్తదానం వల్ల ప్రాణాలను కాపాడవచ్చు



**నాగర్ కర్నూల్ జూన్ 15( స్కైన్యూస్)** రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చు అని క్లాస్ మెంట్ క్లబ్ ఫౌండర్ చైర్మన్ వాసా రాఘవేందర్ అంటారు సోమవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ప్రతిరోజు సేవా కార్యక్రమాలలో భాగంగా 164వ రోజు జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది ప్రమాదాల బారిన పడినప్పుడు రక్తం అవసరం ఉండి సకాలంలో అందక మృత్యువాత పడుతున్నారని ప్రాణాలను కాపాడేందుకే రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు వివరించారు. రక్తదానం చేయడం ద్వారా రక్తదాతలలో ఉత్పత్తి అవుతుందని ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు కార్యక్రమంలో కోశాధికారి సురేందర్ జిల్లా కోశాధికారి కాజా తో పాటు సుధాకర్ రెడ్డి వేణు గౌడ్ సుదర్శన్ ఆంజనేయులు యాదవ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎం. ఈ. ఓ.కి ఏబీవీపీ నాయకుల వినతి



**రంగారెడ్డి జిల్లా జూన్ 15 ( స్కై న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని విద్యా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ ) చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి (ఎం ఈ ఓ) కి వినతిపత్రం సమర్పించారు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లు నిర్దిష్ట దుకాణాల్లోనే పుస్తకాలు, యూనిఫాంల కొనుగోలుకు ఒత్తిడి, విద్యార్థులపై అధిక విద్యాభారం, మౌలిక సదుపాయాల లేమి వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది కార్యక్రమంలో జైపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపించి ఫీజుల దోపిడీని అరికట్టాలి....



**నాగర్ కర్నూల్ జూన్ 15( స్కై న్యూస్)** జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు సోమవారం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై ఇష్టాను రాజ్యంగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఫీజుల భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార ఫీజులను అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పలానా పాఠశాలలోనే పుస్తకాలు దుస్తులు తీసుకోవాలని ఆదేశించడం వల్ల విద్యను వ్యాపారంగా మార్చాలని ఆయన విమర్శించారు సకాలంలో ఫీజులు చెల్లించలేని విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని సంబంధిత ధ్రువపత్రాలను ఇవ్వకుండా నిలిపివేయడం దారుణమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించే ప్రతి పైసాకు అధికారిక రసీదు ఇవ్వవలసి ఉండగా అనధికారికంగా ఇవ్వడం జరుగుతుందని ఏ ప్రైవేటు పాఠశాలలో విద్యాహక్కు చట్టం అమలుకోవడం లేదని అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన కొనసాగుతుందని ఆరోపించారు. ప్రైవేటు పాఠశాలల్లో కనీస వసతులు లేకపోయినా ఫీజులు మాత్రం ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారని విద్యార్థుల రవాణా కొరకు అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు వెంటనే ప్రత్యేకంగా తనిఖీ చేసి విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు

## ఎనిమిదో వార్డులోబోరుకు మోటర్ బిగింపు

**ఆత్మకూరు జూన్ 15( స్కై న్యూస్)** ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం 8వ వార్డు నందు వార్డు కౌన్సిలర్ జ్యోతి జింద శీను ఆద్వారాల్లో బోరుకు మోటర్ బిగించినతెలిపారు గత కొంతకాలంగా కాలనీవాసులు మంచినీటి తీవ్రఇబ్బంది పడుతున్నారు పరిస్థితి గమనించిన వార్డు కౌన్సిలర్ బోరుకు మోటర్ బిగించడంతో సమస్య పరిష్కారమైనట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కాలనీవాసులు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు

# వైద్య రత్న, డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డికి ఘన పదవీ విరమణ సన్మానం...

**భద్రాచలం, జూన్15( స్కై న్యూస్):** భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘకాలం పాటు విశేష వైద్య సేవలను అందించి, ప్రజల గుండెల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం రాఘవ నిలయం భద్రాచలంలో అత్యంత ఘనంగా జరిగింది. భద్రాచలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన మహోత్సవంలో పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు మరియు ఆయన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ కోటిరెడ్డి సేవలను కొనియాడారు. వైద్య రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలు, ఆయనకున్న నిరాడంబర వ్యక్తిత్వం మరియు రోగుల పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సోదరులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన, గిరిజనులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించే ఈ భద్రాచలంలో, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు డాక్టర్ కోటిరెడ్డి గత 12 సంవత్సరాలుగా వేలాది మంది రోగులకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజల గుండెల్లో నిలిచారు. ఈ ఘనత ఒక్క డాక్టర్ కోటిరెడ్డికే దక్కుతుంది" అని కొనియాడారు. ఇంతటి మంచి పేరు తెచ్చిన కోటిరెడ్డి తల్లిదండ్రులకు వక్తలు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ కోటిరెడ్డి దంపతులను గజమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరూ ఆయన పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆ రామచంద్ర మహాప్రభువును ఆకాంక్షిస్తూ ప్రార్థించారు. ఈ కార్యక్రమం భద్రాచలం రెడ్డి భవన్ కన్వీనర్ మందపాటి సుధాకర్ రెడ్డి, ఈసీ మెంబర్ బోగాల శ్రీనివాస్ రెడ్డి, ఆడిట్ మెంబర్ జి.వి. రమణా రెడ్డి, సభ్యులు క్వెస్ట్ రాజా రెడ్డి మారం వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి ప్రముఖులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి, గాదె మాధవ రెడ్డి, బిలిపెల్లి రంగారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి. రమణా రెడ్డి, మోర్తాల సిద్ధారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సిపిఎం పార్టీ బాల నర్సారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి, అన్నెం కోటి రెడ్డి, సూర్య హాస్పటల్ జయచంద్రా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చైతన్య రెడ్డి, బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏరియా హాస్పిటల్ సుపెరిడెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ సుకృత, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పవన్ రెడ్డి, గీతా పావని, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ్ రెడ్డి దంపతులు రెడ్డి నియోజకవర్గ సోదర సోదరీమణులు దంపతులతో సహాపాల్గొని కోటిరెడ్డి కి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు.





# ప్రతి చిన్నారి పాఠశాలలో చేరాలి

**చేరికల పెంపుపై ప్రత్యేక దృష్టి**

**డి ఈ ఓ గోవింద రాజు**



**నారాయణపేట, జూన్ 15:( స్కైన్యూస్)** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్యను అందించడం మనందరి ఉమ్మడి బాధ్యత అని జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజు పేర్కొన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శివాజీనగర్ , ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పరిమళ పురం పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ను పంపిణీ చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభ మైన నేపథ్యంలో ప్రతి విద్యా ర్థికి అవసరమైన విద్యా సామగ్రి సకాలంలో అందేలా చూడాలనిఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, నమోదు వివరాలు, బోధన–అభ్యసన ప్రక్రియ, తరగతి గదుల నిర్వహణ, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను జిల్లా విద్యాశాఖాధికారి పరిశీలిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకా లు, యూనిఫాంలు, అల్పా హార,మధ్యాహ్న భోజన పథకాలు తదితర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచిం చారు. ప్రతి ఇంటిని సంద ర్శించి పాఠశాల వయస్సు గల పిల్లల వివరాలను సేక రించాలని, ఇంకా పాఠశా లలో చేరని బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిం చేందుకు ప్రత్యేక కృషి చేయా లని ఆదేశించారు. విద్యార్థు ల చేరికల పెంపు, నిలుపు దల విషయంలో ఉపాధ్యా యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించా రు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పరిమ ళపురంలో ఈ రోజు నమో దైన నూతన ప్రవేశాలను జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల చేరికల పెంపున కు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ఇదే ఉత్సాహంతో మరిన్ని ప్రవే శాలు సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల రాం నాయక్,శంకర్, సురేందర్, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు నాగార్జున శ్రీనివాస్ పాల్గొ న్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్యను అందించడం మనందరి ఉమ్మడి బాధ్యత. విద్యార్థుల చేరిక పెంపు ద్వారా సమాన విద్యా అవకాశాలను ప్రతి చిన్నారికి అందిస్తామని అన్నారు.

## సింగరేణిలో సమ్మె సైరన్..

# 22 తర్వాత ఎప్పుడైనా సమ్మె

**- గుర్తింపు సంఘం హెచ్చరిక**



**కొత్తగూడెం, జూన్ 15( స్కై న్యూస్):** సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సంస్థను స్తంభింపజేసే స్థాయిలో ఆందోళనలు చేపడతామని, ఈ నెల 22 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య హెచ్చరించారు. సోమవారం పీవీకే–5 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, కార్మికుల సహనాన్ని యాజమాన్యం బలహీనతగా భావించవద్దన్నారు. సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు కేసులు, అలియాస్ పేర్ల మార్పులు, పెర్క్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ తొలగింపు, సొంత ఇంటి స్థలాల కేటాయింపు, డిపెండెంట్ ఉద్యోగాలు వంటి సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు నియామక ఉత్తర్వులు జారీ కావడం ఎఐటీయూసీ పోరాట ఫలితమేనని పేర్కొన్న ఆయన, కార్మికులు ఐక్యంగా ఉంటే మరిన్ని సమస్యలకు పరిష్కారం సాధించవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్త కోల్ బ్లాకుల కేటాయింపు, కొత్త గనుల ప్రారంభం, సంస్థ విస్తరణతో పాటు భవిష్యత్ తరాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. యూనియన్‌తో జరిగిన సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లు అమలు కాకపోవడానికి రాజకీయ జోక్యమే కారణమని ఆరోపించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం మొండివైఖరి కొనసాగిస్తే సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉద్ధృతమవుతాయని, అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెనుకాడబోమని మిరియాల రంగయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, ఉపాధ్యక్షులతోపాటు కత్తెర్ల రాములు, సహాయ కార్యదర్శి గట్టయ్యతో పాటు పలువురు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సేవలు అందించాలి





**ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జూన్ 15:( స్కైన్యూస్)** పోలీసు అధికారులు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు. ఇటీవల పోలీస్ స్టేషన్ లకు నూతన ఎస్‌హెచ్‌ఓలుగా బాధ్యతలు స్వీకరించిన దామరగిద్ద ఎస్ఐ నరేష్, కోస్గి ఎస్ఐ పురుషోత్తం సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన అధికారులకు అభినందనలు తెలియజేసి, తమ విధులను అంకితభావంతోనిర్వహించాలని సూచించారు. మండల పరిధిలో శాంతిభద్రతల పరి రక్షణకు అత్యంత ప్రాధాన్య త ఇవ్వాలని, ప్రజలకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధం గా పనిచేయాలని సూచించా రు. గ్రామాలు, పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, నేరాలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. ప్రజలతో సత్సంబంధా లు కొనసాగిస్తూ కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలో పేతం చేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునికిమర్యాదపూర్వకంగా స్పందించి న్యాయం జరి గేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, బాలికలు,వృద్ధులు,బలహీన వర్గాల భద్రతకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవా ణా, చోరీలు, భూ వివాదా లు, రోడ్డు ప్రమాదాల నివా రణ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజల్లో అవగా హన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా పారదర్శకంగా విధులు నిర్వ ర్తించాలని ఎస్పీ పేర్కొన్నా రు.

వార్తాతరంగాలు



# ప్రోగ్రాం ఆఫీసర్ లు ఫార్మసీ అధికారులతో సమీక్షా సమావేశం

## సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. తుకారాం రాథోడ్

**కొత్తగూడెం జూన్ 15( స్కై న్యూస్):**జిల్లా కార్యాలయం నందు ప్రోగ్రామ్ ఆఫీసర్లతో పునఃశ్చరణ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పల్స్ పోలియో ఈనెల 28న ఉన్నందున దానికి సంబంధించిన సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు అదేవిధంగా మొదటి రోజు బూత్ ఆక్టివిటీ రెండవ రోజు మూడవ రోజుగృహ సందర్శనలు చేయడం గురించి చర్చించడం జరిగినది. ఈ నెల 19న వరల్డ్ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవం సందర్భంగా జిల్లాలో సికిల్ సెల్ ఎనీమియా తలసీమియా, రక్త కణ లోపాలు ఉన్న వారిని గుర్తించి స్క్రీనింగ్ చేయుట క్యాంపులు నిర్వహించడం గురించి మాట్లాడడం జరిగినది. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది కొరత ఉన్నందున వాటిని అధిగమించడానికి ఒక పటిష్ట ప్రణాళికను తయారు చేయుట గురించి వివరించడం జరిగినది..డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ జిల్లా ఫార్మసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల నిర్వహణ, నిల్వ, పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గడువు ముగిసిన మందులు వినియోగానికి అనర్హమైన మందుల రికార్డులు, డిస్కార్డ్ చేసిన



మందుల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.వ్యాక్సిన్లు ఫార్మసీ మందుల కోసం ప్రత్యేక స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని, వేగంగా వినియోగమయ్యే తక్కువగా వినియోగమయ్యే మందులపై ఎప్పటికప్పుడు విశ్లేషణ చేపట్టి అవసరమైన మేరకు నిల్వలను నిర్వహించాలని సూచించారు.రోగనిరోధక టీకాల కార్యక్రమంలో ఉపయోగించే వ్యాక్సిన్లను నిర్దేశిత ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడంతో పాటు కోల్డ్ చైన్ నిర్వహణను కచ్చితంగా పాటించాలని తెలిపారు. వ్యాక్సిన్ల నాణ్యతను కాపాడేందుకు కోల్డ్ చైన్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.అలాగే మందుల కొనుగోలు, స్వీకరణ,



పంపిణీ, నిల్వలకు సంబంధించిన అన్ని లావాదేవీలను ఈ-ఔషధి పోర్టల్ లో సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని ఆరోగ్య సంస్థల్లో అవసరమైన మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ఫార్మసీ అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్వో కొత్తగూడెం డాక్టర్ సాయి కళ్యాణ్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ప్రతాప్ ,డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి ,డిపిఎమ్ఓ మోహన్, సిహెచ్ఓ నాగభూషణం, జిల్లా ఫార్మసీ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రఘు జన్మదిన కార్యక్రమం...

**నివాసంలో కలిసి అభినందించిన కాంగ్రెస్ నాయకులు**

**ప్రజా సేవలో మరింత రాణించాలని ఆకాంక్ష**

**రంగారెడ్డి జిల్లా జూన్ 15 ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు నాయక్ గారి జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు



ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, వెల్‌జర్ల గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జాంగారి రవి తదితరులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పి. రఘు నాయక్ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేస్తున్న సేవలను నాయకులు కొనియాడారు.

# సీసీటీఎన్ఎస్ 2.0 అమలు కేసుల వివరాలు సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి

**వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన రక్షణ పరమైన చర్యలు చేపట్టాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**కొత్త గూడెం జూన్ 15( స్కై న్యూస్):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ సీసీటీఎన్ఎస్ 2.0 పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు నిర్దేశిత కాల పరిమితిలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ప్రతి పోలీసు అధికారి సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ లను నిశితంగా పరిశీలించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో




పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ నివాస ప్రాంతాల్లో వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని



కోరారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ జిల్లాలోని సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర యువ కార్యకర్తల విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్. రాజు**

**రంగారెడ్డి జిల్లా, జూన్ 15 (స్కై న్యూస్)**: సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 16, 17 తేదీల్లో కొత్తపేట్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో రాష్ట్ర యువ కార్యకర్తల విస్తృత సమావేశాలు నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్. రాజు తెలిపారు షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన యువత, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాలను




విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.యువ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం సీపీఎం నిరంతరం పోరాడుతోందన్నారు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో శ్రీను నాయక్, బిసా సాయిబాబు, కొంగరి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడిగా నరసింహ మాదిగ నియామకం

**రంగారెడ్డి జిల్లా జూన్ 15 ( స్కై న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన పెంటనోళ్ల నరసింహ మాదిగ నియమితులయ్యారు డిప్యూటీ డైరెక్టర్ రామారావు చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తున్న నరసింహ మాదిగ, దళిత, గిరిజన వర్గాల సమస్యల పరిష్కారం కోసం రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నారు తన నియామకానికి సహకరించిన మందకృష్ణ మాదిగ, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రామారావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారుల ప్రతిభ

**కొత్త గూడెం జూన్ 15( స్కై న్యూస్):**హైదరాబాద్‌లోని గౌలిపురాలో ఈ నెల 13, 14 తేదీలలో నిర్వహించిన అండర్-15 రాష్ట్రస్థాయి బాల, బాలికల బాక్సింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు.33 కేజీల విభాగంలో టీ. మణికంఠ




రజత పతకం, 70 కేజీల విభాగంలో ఎ. జోనతన్ రజత పతకం, 70o కేజీల విభాగంలో కె. సోహిత్ చంద్ర రజత పతకం సాధించారు. అలాగే 40 కేజీల బాలికల విభాగంలో కె. భావన కాంస్య పతకాన్ని గెలుచుకుంది.రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు సాధించిన ఈ విజయంపై కోచ్ శ్రీనివాస్ మట్టపర్తి మానస హర్షం వ్యక్తం చేశారు. విజేతలను జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి, మట్టపర్తి రమేష్ అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో సాధించిన ఈ విజయాలు జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# వస్త్ర మరియు జనపనార సంచులను వినియోగించాలి...

**ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు**

**మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి**

**నాగర్ కర్నూల్ జూన్ 15 (స్కైన్యూస్)** వస్త్ర మరియు జనపనార సంచులను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని ప్లాస్టిక్ వినియోగం ద్వారా ప్రమాదకరమని మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కిరాణా వర్తక సంఘం కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు సమావేశానికి కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు సంబు పాండు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిబంధనలు అతిక్రమించి వినియోగిస్తే జరిమానా తప్పదని




హెచ్చరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నయ వస్తువుల వాడకం వల్ల పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు ఘన వ్యర్థ పదార్థాలను పారవేయడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వాటి వల్ల




అనారోగ్యం ఏర్పడదని వివరించారు అనంతరం 3 జనాపనార సంచులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కందికొండ సాయికుమార్ నరేష్ శ్రీకాంత్ శ్రీనివాసులు సాయి బాలాజీ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక పద్ధతులతో చెరకు సాగులో ఆదర్శంగా రైతు, కాంగ్రెస్ నేత రఫీఖ్ అహ్మద్ పటేల్

**రంగారెడ్డి జిల్లా జూన్ 15 : ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం సంతాపూర్ గ్రామానికి చెందిన రైతు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఫీఖ్ అహ్మద్ పటేల్ ఆధునిక పద్ధతులతో చెరకు సాగు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు తన 6.5 ఎకరాల్లో కో.13007 హై షుగర్ రకం చెరకు పంటను డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేసి మంచి ఫలితాలు సాధిస్తున్నారు కేవలం రెండు నెలల 20 రోజుల్లోనే పంట అద్భుతంగా ఎదగడంతో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కిషన్ రెడ్డి పొలాన్ని సందర్శించి రైతును



అభినందించారు నాణ్యమైన విత్తనాలు, సేంద్రీయ ఎరువులు, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు, లాభాలు పొందవచ్చని రఫీఖ్ అహ్మద్ పటేల్ తెలిపారు ఈ సందర్భంగా కావేరి మైక్రోటెక్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు కూడా పంటను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

**ప్రతిబా విద్యార్థులకు సన్మానం**

**నాగర్ కర్నూల్ జూన్ 15 (స్కై న్యూస్)** ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిస్తున్నారని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మైనోద్దీన్ అన్నారు సోమవారం బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థులను సన్మానించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యను అభ్యసించిన 30 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి ప్రతిభ ఘనపరిచారని వివరించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతూ ఆర్థిక ప్రయోజకులుగా మారాలని కోరారు



అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు పాఠశాలలో విద్య అభ్యసించిన వార్డులు 103 మంది ఉత్తీర్ణత సాధించారని ముగ్గురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం గర్వకారణం అన్నారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు



బహుమతిని అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణ చంద్రకళ తిరుపతమ్మ సంధ్య గాయత్రి రాఘవేందర్ రెడ్డి రాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## బిజినెస్

### ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం..

### మిలియన్లకొద్దీ యూజర్ల ఫిర్యాదులు




సోషల్ మీడియా యాప్స్ అయిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఇండియా సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో వీటి సేవలు నిలిచిపోయాయి. యూజర్లకు అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఫీడ్ లోడ్ కావడం లేదు. దీంతో చాలా దేశాల్లోని యూజర్లు మెటా సంస్థకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇండియాతోపాటు యూఎస్, కెనడా, ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్స్, యూకే వంటి పలు దేశాల్లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఫీడ్ లోడ్ కావడం లేదు. యూజర్లకు కంటెంట్ రిఫ్రెష్ అవ్వడం లేదు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం ఏడు గంటల నుంచి ఈ రకమైన ఇబ్బంది తలెత్తిందని యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అనేక దేశాల్లో వెబ్‌లో, మొబైల్‌లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీలు రావడం లేదని పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని పలు ఆన్‌లైన్, సోషల్ మీడియా ట్రాకింగ్ సైట్లు కూడా ధృవీకరించాయి. కొందరు యూజర్లు లాగిన సమస్యల్ని కూడా ఎదుర్కొంటున్నారు. కంటెంట్ క్రియేటర్లు చాలా ఇబ్బందులు ఈ పరిణామంపై చిరాకు పడుతున్నారు. ఎక్స్ సహా ఇతర ప్లాట్‌ఫామ్స్ వేదికగా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అయితే, ఈ అంశంపై మెటా ఇప్పటివరకు స్పందించలేదు. దీంతో మెటా ఎప్పుడు ఈ సమస్యను పరిష్కరిస్తుందా అని యూజర్లు ఎదురుచూస్తున్నారు. డిజిటల్ యుగంలో యూజర్లు సోషల్ మీడియా వాడకుండా నిమిషాలు కూడా ఉండలేని పరిస్థితి ఉంది. అలాంటిది ప్రపంచవ్యాప్తంగా ఈ పరిస్థితి ఎదురవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### పెరిగిన భారత్ బంగారం నిల్వల విలువ



భారత విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో స్వల్ప తగ్గుదల నమోదైనప్పటికీ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వద్ద ఉన్న బంగారం నిల్వల విలువ గణనీయంగా పెరిగింది. ఆర్‌బీఐ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 5తో ముగిసిన వారంలో దేశ బంగారం నిల్వల విలువ 1.98 బిలియన్ డాలర్లు పెరిగి 114.58 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో మొత్తం విదేశీ మారక ద్రవ్య నిల్వలు 711 మిలియన్ డాలర్లు తగ్గి 681.61 బిలియన్ డాలర్ల వద్ద నిలిచాయి. ఫారెక్స్ రిజర్వుల్లో అతిపెద్ద వాటా కలిగిన విదేశీ కరెన్సీ ఆస్తులు 2.70 బిలియన్ డాలర్లు తగ్గి 543.44 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఎఫ్‌సీఏలను అమెరికా డాలర్ విలువలో లెక్కిస్తారు. అయితే ఈ నిల్వల్లో యూరో, పౌండ్ స్టెర్లింగ్, జపాన్ యెన్ వంటి ఇతర ప్రధాన కరెన్సీలు కూడా ఉండటంతో, వాటి మారకపు విలువల్లో చోటుచేసుకునే మార్పులు ఎఫ్‌సీఏపై ప్రభావం చూపుతాయి. గత వారంలో భారత విదేశీ మారక నిల్వలు సుమారు 938 మిలియన్ డాలర్లు పెరిగిన విషయం తెలిసిందే. రూపాయి మారకపు విలువలో అధిక ఒడిదుడుకులు కనిపించినప్పుడు లేదా మార్కెట్లో అసాధారణ పరిస్థితులు నెలకొన్నప్పుడు ఆర్‌బీఐ ఫారెక్స్ మార్కెట్లో జోక్యం చేసుకుంటూ నిల్వలను వినియోగిస్తుంది. ఇటీవల అమెరికా డాలర్ నిల్వలను బలోపేతం చేయడం, రూపాయి స్థిరత్వానికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ఎఫ్‌సీఎన్‌ఆర్-బీ (ఖీజచీ=-దీ) డిపాజిట్ల హెడ్జింగ్ ఖర్చును భరించనున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. ప్రస్తుతం భారత రూపాయి అమెరికా డాలర్‌తో పోలిస్తే 95 స్థాయి వద్ద ట్రేడవుతోంది. ఇది ఈ ఏడాది ప్రారంభంలో నమోదైన 97 స్థాయితో పోలిస్తే మెరుగైన స్థితిగా భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో రూపాయి మారకం విలువ 94.70 నుంచి 95.60 మధ్య కదలాడే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# వడదెబ్బ కాదు.. ధరదెబ్బ..

**మేలో విజృంభించిన రిటైల్ ద్రవ్యోల్బణం**

**గత నెలలో 3.93 శాతంగా నమోదు**

**ఆహారోత్పత్తుల రేట్లు పైపైకి**

**భారీగా పెరుగుతున్న ఇంధన ధరలూ కారణమే**




**న్యూఢిల్లీ :** ఈసారి మండుటెండల్లో వడదెబ్బ సంగతేమోగానీ.. ధరదెబ్బ మాత్రం అందరికీ గట్టిగానే తగిలింది. కొనుగోలుదారుల జేబుల్ని గుల్ల చేసేలా మేలో రిటైల్ ద్రవ్యోల్బణం విజృంభించింది మరి. అంతకుముందు నెలతో పోల్చితే గత నెలలో దాదాపు 50 బేసిస్ పాయింట్లు ఎగిసి 3.93 శాతంగా నమోదైంది. ఏప్రిల్‌లో 3.48 శాతంగానే ఉన్న విషయం తెలిసిందే. పెరుగుతున్న పెట్రో ధరలు, ఆహారోత్పత్తుల ధరలే ఇందుకు కారణమని శుక్రవారం విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెప్తున్నాయి. దేశీయ మార్కెట్‌లో మే 15 నుంచి లీటర్ పెట్రోల్, డీజిల్ రేట్లు దాదాపు రూ.8 చొప్పున, గృహావసరాలకు వినియోగించే వంటగ్యాస్ ధర సుమారు రూ.90 పెరిగిన సంగతి విదితమే. ఈ క్రమంలో పెరిగిన రవాణా ఖర్చులు.. అన్ని వస్తూత్పత్తుల ధరల్ని ఎగదోస్తున్నాయని ఆర్థిక నిపుణులు ప్రస్తుత పరిస్థితిని విశ్లేషిస్తున్నారు. ఇప్పటిదాకా పెరిగిన ఇంధన ధరలు.. నేరుగా ద్రవ్యోల్బణాన్ని 36 బేసిస్ పాయింట్లు పెంచాయని తేటతెల్లమవుతున్నది.

**ఆహార ద్రవ్యోల్బణం సెగ**

ఈసారి మే నెలలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ఆహార ద్రవ్యోల్బణం 4.78 శాతంగా ఉన్నది. ఏప్రిల్‌లో 4.2 శాతంగా నమోదైనట్టు జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) చెప్తున్నది. ఈ క్రమంలో ఈసారి వర్షపాతం దేశ ఆర్థిక వ్యవస్థ కదలికల్నే ప్రభావితం చేయగలదన్న అంచనాలు వినిపిస్తున్నాయి. దేశంలో ఎక్కువగా వర్షాధార పంటలేనన్నది తెలిసిందే. దీంతో ఈసారి వర్షాలు సమృద్ధిగా కురువకపోతే.. సహజంగానే పంట దిగుబడులపై ఆ ప్రభావం కనిపిస్తుంది. ఇదే జరిగితే ఆహార ద్రవ్యోల్బణం, ఆ సెగతో రిటైల్ ద్రవ్యోల్బణం ఇంకా పెరుగడం ఖాయమే. ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను ద్రవ్యోల్బణం అంచనాలను పెంచేసింది. 5.1 శాతంగా నమోదు కావచ్చన్నది. వర్షాభావ పరిస్థితులే ఏర్పడితే ఈ స్థాయిని మించి ద్రవ్యోల్బణ గణాంకాలు పరుగులు పెడుతాయని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. ఇక రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి కట్టడి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 6 శాతాన్ని దాటనీయరాదని ఆర్బీఐకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల సారాంశం. కానీ వాస్తవ పరిస్థితులు.. ఆ టార్గెట్‌ను దాటేసేలా ఉండటం గమనార్హం.

**ఇదీ సంగతి..**

బంగారం, వెండి తదితర విలువైన లోహాల ఆభరణాలతో పాటు టమాట వంటి పలు కూరగాయల ధరలు బాగా పెరిగాయి. రిటైల్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో టమాట రేటు రూ.60కిపైగానే పలుకుతున్నది చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలోనే ఆలుగడ్డ తదితర కూరగాయలు, వాహనాల ధరలు తక్కువగా ఉన్నా.. తుది గణాంకాలపై ప్రభావం చూపలేకపోయాయన్న విశ్లేషణలు వస్తున్నాయి. కాగా, అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలుగుతున్నది. సరుకు రవాణాకు కీలకమైన హొర్ముజ్ జలసంధి మూసివేత కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల్ని పెంచేస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా దాడులు, ఇరాన్ తమ పొరుగు దేశాలపై ప్రతిదాడులతో ఇప్పట్లో మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టేలా లేవు. ఈ నేపథ్యంలో దిగుమతుల ద్వారానే దాదాపు 90 శాతం ఇంధన అవసరాలను తీర్చుకుంటున్న భారత్‌కు మున్ముందు ఇబ్బందులేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెరిగే పెట్రో ధరలతో ద్రవ్యోల్బణం రాబోయే నెలల్లో గణనీయంగా పెరిగే సంకేతాలే కనిపిసున్నాయి.

**ధరల్లో తెలంగాణ టాప్**

రాష్ట్రంలో అధిక ధరలు.. వినియోగదారుల టాప్ లేపేస్తున్నాయి. జాతీయ ద్రవ్యోల్బణం గణాంకాలకు ఇంచుమించు రెట్టింపు స్థాయిలో నమోదవుతున్న రాష్ట్ర ద్రవ్యోల్బణం గణాంకాలే ఇందుకు నిదర్శనం. గత నెల మేలోనూ దేశంలో మరే రాష్ట్రంలో లేనంతగా తెలంగాణ రిటైల్ ద్రవ్యోల్బణం రికార్డైంది. ఏకంగా 6.15 శాతంగా నమోదైంది. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా తెలంగాణలో నమోదైన ద్రవ్యోల్బణం గణాంకాలే రాష్ట్రాలవారీగా చూసినైట్లైతే టాప్‌లో ఉండటం గమనార్హం. ముఖ్యంగా ఆహారోత్పత్తుల ధరలు ఠారెత్తిస్తున్నాయి. దీంతో సామాన్య కుటుంబాల వంటింటి బడ్జెట్ తలకిందులైపోతున్నది. దాదాపు అన్ని కూరగాయల రేట్లు కిలో రూ.80-120 స్థాయిలో ఉన్నాయి మరి. పప్పు ధాన్యాలు, వంట నూనెలు, ఇతర ఆహారోత్పత్తుల పరిస్థితి ఇలాగే ఉన్నది. దీంతో ధరల అదుపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

## సెన్సెక్స్ 1,695 పాయింట్లు పైకి.. ఒక్కరోజే 9.7 లక్షల కోట్ల సంపద పెంపు



భారతీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలు చవిచూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఏకంగా 1695 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ కూడా అత్యధికంగా 461.30 పాయింట్లు పైకి ఎగసింది. ట్రేడింగ్ ఉదయం భారీ లాభాల్లో 74,709.27 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఒక దశలో సెన్సెక్స్ 75,608.02 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 1695.40 పాయింట్ల లాభంతో 75,527.95 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరకు 461.30 పాయింట్ల లాభంతో 23,622.90 పాయింట్ల వద్ద ముగిసింది. భారీ లాభాల కారణంగా స్టాక్ మార్కెట్ ఈ ఒక్కరోజే ఏకంగా రూ.9.7 లక్షల కోట్లు అర్జించింది. దీంతో భారత స్టాక్ మార్కెట్ విలువ రూ.452.33 లక్షల కోట్ల నుంచి రూ.462.05 లక్షల కోట్లకు పెరిగింది. సెన్సెక్స్ 20 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, ఇండిగో, ఎల్అండ్‌టీ, టైటాన్ షేర్లు లాభపడగా, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గాయి. శుక్రవారం బ్రెంట్ బ్యారెల్ క్రూడాయిల్ ధర 86 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర కూడా తగ్గి, 4224 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.11గా ఉంది. ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గడం, శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉండటం, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం మార్కెట్‌కు కలిసొచ్చింది.

# భారత తుది జట్టు ఇదే!




పొట్టి క్రికెట్ మహా సంగ్రామానికి సమయం ఆసన్నమైంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 12- జూలై 5 మధ్య ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్-2026 టోర్నీకి షెడ్యూల్ ఖరారైంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్- శ్రీలంక మధ్య శుక్రవారం ఈ మెగా ఈవెంట్‌కు తెరలేవనుంది. ఇక భారత మహిళా జట్టు తమ తొలి మ్యాచ్‌లోనే దాయాది పాకిస్తాన్‌ను ఎదుర్కోనుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఆదివారం (జూన్ 14) ఇరుజట్లు ముఖాముఖి తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ పాక్‌తో తలపడే భారత తుదిజట్టుపై తన అంచనా తెలియజేశాడు. "ఓపెనర్‌గా షఫాలీ వర్మనే సరైన ఆప్షన్. ఆమెకు తోడుగా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఉండనే ఉంది. యస్తికా భాటియా కూడా అద్భుతంగా ఆడుతోంది. మూడో స్థానంలో ఆమెను ఆడించాలి. నాలుగో స్థానంలో జెమీమా రోడ్రిగ్స్, ఐదో స్థానంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఆడుతుంది. రిచా ఘోష్ ఆరో స్థానంలో పవర్ హిట్టర్‌గా సేవలు అందించగలదు. భారతి ఫుల్మాలిని ఎంపిక చేయాలనే ఉంది. కానీ రాధా యాదవ్‌తో పోలిస్తే ఆమె కాస్త వెనుబడి ఉన్నట్లు అనిపిస్తోంది. కాబట్టి ఫినిషర్‌గా రాణించగల లెఫ్టార్మ్ స్పిన్నర్ రాధా యాదవ్‌నే నేను ఎంచుకుంటాను. ఆ తర్వాతి స్థానంలో దీప్తి శర్మ ఉంటుంది. క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, శ్రీచరణి బౌలింగ్ విభాగంలో సేవలు అందిస్తారు" అని అభిషేక్ నాయర్ స్టార్ స్పోర్ట్స్ షోలో తన అభిప్రాయాలు పంచుకున్నాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు అభిషేక్ నాయర్ ఎంచుకున్న భారత తుదిజట్టు

షఫాలీ వర్మ, స్మృతి మంధాన, యస్తికా భాటియా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, రాధా యాదవ్, దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి, శ్రీచరణి, క్రాంతి గౌడ్.

### అతడిని విస్మరించొద్దు..

### సెలెక్టర్లకు మాజీ క్రికెటర్ హెచ్చరిక!




టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ టెస్టు క్రికెట్‌లో వేగంగా ఆడుతాడనే పేరుంది. కానీ వన్డే, టీ20 క్రికెట్‌లో మాత్రం పంత్ ఆట పూర్తి విరుద్ధంగా ఉంటుంది. వేగంగా ఆడాల్సిన వన్డే, టీ20 క్రికెట్‌లో సరిగ్గా ఆడకపోవడం.. ఆచితూచి ఆడాల్సిన టెస్టు క్రికెట్‌లో వేగాన్ని చూపించడం పంత్ నైజం. అయితే ఇటీవలే పేలవ ఫామ్ కారణంగా వన్డే, టీ20 క్రికెట్‌లో చోటు కోల్పోయిన పంత్ టెస్టు జట్టులో మాత్రం స్థానం నిలుపుకున్నాడు. అయితే పరిమిత ఓవర్ల ఆటలో పంత్ ఆట ఇక ముగిసినట్లేనని అభిప్రాయాలు వ్యక్తమవుతున్న వేళ టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ కీలకవ్యాఖ్యలు చేశాడు. జియో హాట్‌స్టార్ ఇంటర్వ్యూలో పఠాన్ మాట్లాడాడు. పంత్‌ను వైట్‌బాల్ జట్టు నుంచి తొలగించినప్పటికీ 2027 వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో అతడిని పూర్తిగా విస్మరించివద్దని సెలెక్షన్ కమిటీని కోరాడు. 'వన్డే క్రికెట్ నుంచి తప్పించారనే నిరాశ వాదాన్ని వదిలేసి మళ్లీ ట్రాక్ ఎక్కితే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియాలో చోటు దక్కించుకోవడం పంత్‌కు పెద్ద కష్టమేమి కాదు. ఈ విషయంలో పంత్ తన సహచర క్రికెటర్లను ఆదర్శంగా తీసుకోవాలి. వన్డేల్లో వికెట్ కీపర్ ఇప్పుడు కేఎల్ రాహుల్ తొలి ఛాయిస్. ఓపెనర్‌గా, అవసరమైతే ఐదు లేదా ఆరో స్థానంలోనూ బ్యాటింగ్ చేయగలడు. అతడికి బ్యాకప్‌గా ఇషాన్ కిషన్ ను తీసుకొచ్చారు. ఇషాన్ కూడా టాపార్డర్‌లో బ్యాటింగ్ చేస్తాడు. షార్ట్‌పిచ్ బంతులను కూడా చక్కగా ఆడగలడు. బీసీసీఐకి మూడో ఆప్షన్ సంజు శాంసన్. అతడికి ఎప్పుడు అవకాశం వచ్చినా వన్డేల్లో సత్తా చాటడంలో ముందుంటాడు. గత టీ20 ప్రపంచకప్‌లోనూ శాంసన్ పలు కీలక ఇన్నింగ్స్ లు ఆడటం చూశాం. పంత్ విషయంలో మాత్రం సెలక్టర్లకు ఒక విజ్ఞప్తి చేస్తున్నా. 2027 వన్డే ప్రపంచ కప్ సెలక్షన్స్‌లో పూర్తిగా అతడిని పక్కన పెట్టొద్దు. పరిమిత ఓవర్ల క్రికెట్లో అతడి ఫామ్ గొప్పగా లేదని తెలుసు. గతంలో ఇషాన్ కిషన్ కూడా జట్టులో నుంచి బయటకు వెళ్లాడు. తర్వాత రాణించి మళ్లీ జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. సారథిగా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని జార్ఖండ్‌కు అందించాడు. అందుకే అతడిని పంత్ స్ఫూర్తిగా తీసుకోవాలి. వైట్‌బాల్ క్రికెట్‌లోకి గ్రాండ్ రీఎంట్రీ ఇవ్వాలి.' అని ఇర్ఫాన్ తెలిపాడు. పంత్ చివరిసారిగా 2024లో వన్డే మ్యాచ్ ఆడాడు. 2025 చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన టీమిండియా జట్టులో ఉన్నప్పటికీ రిజర్వ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లోనూ పంత్ కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలమయ్యాడు. లక్నో సూపర్‌జెయింట్స్ తరఫున 14 మ్యాచ్‌లాడిన పంత్ 312 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

## స్పోర్ట్స్

### దోహా డైమండ్ లీగ్‌కు నీరజ్ చోప్రా దూరం..!




లపారిస్ ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రా మరో మెగా ఈవెంట్‌కు దూరమయ్యాడు. గాయంతో బాధ పడుతున్న చోప్రా ప్రతిష్ఠాత్మక దోహా డైమండ్ లీగ్ నుంచి వైదొలిగాడు. వెన్ను గాయం నుంచి కోలుకుంటున్న అతడు జూన్ 19 నుంచి మొదలయ్యే మెగా ఈవెంట్‌లో పాల్గొనడం లేదు. దాంతో, నిరుడు ఇదే లీగ్‌లో 90 మీటర్ల దూరం ఈటెను విసిరిన భారత స్టార్ జావెలిన్ త్రోయర్ ఆటను అభిమానులు మిస్ కానున్నారు. ఈ మధ్య కాలంలో గాయాల కారణంగా పలు టోర్నీలకు దుమ్మా కొడుతున్న నీరజ్ చోప్రా ఈటెను పట్టేందుకు మరింత సమయం పట్టనుంది. ప్రస్తుతం నీరజ్ వెన్నెముక గాయం నుంచి కోలుకుంటుండడమే అందుకు కారణం. ఫలితంగా జూన్ 19 నుంచి జరిగే దోహా డైమండ్ లీగ్‌కు చోప్రా దూరమయ్యాడు. త్వరలో జరుగబోయే కామన్‌వెల్త్ గేమ్స్, ఆసియా క్రీడలే లక్ష్యంగా పెట్టుకున్న నీరజ్.. సైకోథెరపిస్ట్ ఇషాన్ మర్వాహ, కోచ్ జై చౌదరీ సాయంతో స్విట్జర్లాండ్‌లోని బీయెన్నేలో 47 రోజుల శిక్షణ తీసుకుంటున్నాడు.



# పోరాటాల భోగి

చార్మింగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పానిండియా పిరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్‌నంది దర్శకత్వంలో కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ చెబుతున్నారు. ప్రస్తుతం కళాదర్శకుడు కిరణ్‌కుమార్ మన్నె ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ నేతృత్వంలో తెరకెక్కిస్తున్న ఈ పోరాట సన్నివేశాలు ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని అందిస్తాయని, శర్వానంద్ తన రిస్కీ స్టంట్లతో సరికొత్త కోణాన్ని తెరపై ఆవిష్కరించనున్నారని మేకర్స్ చెబుతున్నారు. 20రోజుల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో సినిమాకు చెందిన కీలక భాగం పూర్తి కానున్నది. 1960ల నేపథ్యంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతున్నదని, శర్వా కెరీర్‌లోనే చెప్పుకోదగ్గ సినిమాగా ఇది నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిశోర్‌కుమార్ ఆరోకియా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

# సత్యదేవ్ సాహసం.. రావు బహదూర్ టీజర్ రిలీజ్



సత్యదేవ్ హీరోగా వస్తోన్న లేటేస్ట్ మూవీ రావు బహదూర్. ఈ చిత్రాన్ని దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు. గతంలో ఆయన డైరెక్ట్ చేసిన 'కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' చిత్రాలు టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్నాయి. మహేశ్‌బాబు, నమ్రాతా శిరోద్కర్ సొంత నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటైర్టైన్మెంట్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుంది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో సత్యదేవ్ రోల్ చూస్తుంటే విభిన్నంగా ఉండనుందని తెలుస్తోంది. డిఫరెంట్ లుక్స్‌లో సత్యదేవ్ అదరగొట్టేశారని అర్థమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో సత్యదేవ్ పాత్ర సరికొత్తగా ఉండనుందని టీజర్‌తోనే స్పష్టమవుతోంది. ఈ చిత్రంలో వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, కునాల్ కౌశిక్, మాస్టర్ కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది.

## నాగ్ 'సోగ్గాడే' సీక్వెల్ వాయిదా?.. ట్రాక్‌లోకి కింగ్ 100వ చిత్రం



కింగ్ అక్కినేని నాగార్జున ప్రతిష్టాత్మక 100వ చిత్రాన్ని 2027 సంక్రాంతి బరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో గతంలో అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటించిన 'సోగ్గాడే చిన్ని నాయన' సీక్వెల్ ప్రస్తుతానికి పక్కకు వెళ్లినట్లు ఇండస్ట్రీ వర్గాల నుంచి సమాచారం. రా కార్తీక్ దర్శకత్వంలో క్రైమ్ అండ్ మనీ హీస్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న నాగ్ 100వ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తయింది. ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు 'జైలర్ 2', 'విశ్వంభర', 'స్వయంభు' వంటి భారీ పాన్-ఇండియా చిత్రాలు విడుదలకు క్యూ కట్టడంతో, వాటితో పోటీ పడకుండా నేరుగా సంక్రాంతి సీజన్‌లో రావడమే మంచిదని నాగార్జున భావిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో చాలా కాలం తర్వాత ఈ చిత్రంలో నాగార్జున సరసన టబు నటిస్తుండగా, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యంగ్ డైరెక్టర్ అయినప్పటికీ రా కార్తీక్ ఈ పీరియాడిక్ కథను, నాగార్జున విభిన్న షేడ్స్ లుక్‌ను అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో నాగ్ లుక్ కోసం 'డీ-ఏజింగ్' టెక్నాలజీని కూడా వాడుతున్నారట. దసరా కానుకగా ఈ సినిమా ఫస్ట్ టీజర్ వచ్చే అవకాశం ఉంది.

# వెంకీమామ-అనిల్ రావిపూడి కాంబో.. బీచ్‌లో క్రేజీ అప్‌డేట్



ప్రతి సంక్రాంతికి హిట్ కొడుతున్న టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఈ ఏడాది కూడా మనశంకరవరప్రసాద్‌గారు మూవీతో సూపర్ హిట్ అందుకున్నారు. చిరంజీవి- వెంకీతో కలిసి ఫుల్ ఎంటర్‌టైన్ చేశారు. వీరిద్దరి కాంబోలో బాగానే వర్కవుట్ అయింది. ఇద్దరు స్టార్స్‌ను తీసుకుని కామెడీ ఎంటర్‌టైనర్ తెరకెక్కించడం ఒక్క అనిల్ రావిపూడికే సాధ్యమని టాలీవుడ్ సినీ ప్రియులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా మరోసారి టాలీవుడ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సంక్రాంతికి వస్తున్నాం అంటూ వెంకీమామతో బ్లాక్‌బస్టర్ కొట్టిన అనిల్.. మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు వచ్చేస్తున్నారు. వెంకీతో పాటు కల్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ స్క్రిప్ట్ దాదాపు రెడీ అయిపోయింది. త్వరలోనే ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలోనే అనిల్ రావిపూడి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్‌ను మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎంచుకున్నారు. ఈ విషయాన్ని రోటీన్‌గా కాకుండా చాలా క్రేజీగా అనౌన్స్ చేశారు. వివాహ భోజనంబు చిత్రంలోని సుత్తి వీరభద్రరావు, బ్రహ్మానందం మధ్య బీచ్‌లో జరిగే ఓ సన్నివేశాన్ని రీక్రియేట్ చేశారు. ఈ వీడియో చాలా ఫన్నీగా ఆడియన్స్‌ను అలరిస్తోంది. ఆ సినిమాలో లాగే బీచ్‌లో జీవీ ప్రకాశ్‌ను ఇసుకలో పూడ్చి మరి మ్యూజిక్ కంపోజ్ చేయించారు. ఆ తర్వాత పాటల రచయితగా అనంత శ్రీరామ్ పని చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే అప్‌డేట్స్‌తో అనిల్ రావిపూడి సరికొత్తగా దూసుకెళ్తున్నారు. దీంతో వెంకీ మామ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.



# ప్రియదర్శి హీరోగా సుకుమార్, బన్నీవాస్ సినిమా

టాలీవుడ్‌లో ఇంట్రెస్టింగ్ కాంబో రెడీ అవుతున్నది. పానిండియా దర్శకుడు సుకుమార్, ప్రముఖ యువ నిర్మాత బన్నీ వాస్ కలిసి ప్రియదర్శి హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడెవరు? ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరు? అనే విషయాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రానున్న ఈ కొత్త సినిమా.. సినీ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

# గ్రామీణ కథతో డైరెక్షన్

హీరో కిరణ్ అబ్బవరం దర్శకుడిగా మెగాఫోన్ పట్టారు. ఆయన హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న కొత్త సినిమా చిత్రీకరణ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. దేవిక భట్ హీరోయిన్‌గా నటించనున్న ఈ చిత్రంలో శరత్‌కుమార్, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ సుధాకర్ చాగంటి ఈ సినిమాను నిర్మిస్తుండగా సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రీ లుక్ తరహాలో శుక్రవారం ఈ సినిమా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'ఏక్ దమ్ బిందాస్ పకానే వాలే' అన్నది ఈ సినిమా ట్యాగ్‌లైన్. "దర్శకుడిగా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్ కథను సిద్ధం చేశారు కిరణ్ అబ్బవరం. ఈ చిత్రానికి కిరణ్ కథారచయితగా, హీరోగా, స్క్రీన్ ప్లే రైటర్‌గా, దర్శకుడిగా చేస్తున్నారు. యూత్‌ను, కుటుంబ ప్రేక్షకులను మెప్పించే ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుంది" అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కెమెరా: విశ్వాస్ డేనియల్.



# ఉమ్మడి మహబూబ్ నగర్ నాయకులతో కేటీర్ సమీక్ష...

**హైదరాబాద్ జూన్ 15(స్ప్రైన్యూస్ )** మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి నివాసంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నేతలతో సమీక్ష నిర్వహించి,దిశానిర్దేశం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సమావేశంలో మాజీ మంత్రులు డా.సి.లక్ష్మా రెడ్డివి. శ్రీనివాస్ గౌడ్,నిరంజన్ రెడ్డి ,ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామ్ రెడ్డి ,నవీన్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే విజేయుడు ,మాజీ ఎంపీలు మన్నె శ్రీనివాస్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి,బీరం హర్షవర్ధన్ రెడ్డి, అంజయ్య యాదవ్ గారు, జైపాల్ యాదవ్,చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు...





# భారతదేశానికి ఎలాంటి సంక్షోభం లేదు

ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించే క్రమంలో రాహుల్ గాంధీ, దేశ ప్రజలు సాధించిన విజయాలను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశంలో ఎలాంటి సంక్షోభం లేకపోయినా, రాహుల్ గాంధీ ఊహాజనిత భయాలను సృష్టిస్తున్నారని ఆమె మండిపడ్డారు. లోక్‌సభలో మాట్లాడిన ప్రతిసారీ దేశంలో అన్ని వ్యవస్థలూ కుప్పకూలిపోయినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తుంటారని విమర్శించారు. కరోనా, పశ్చిమాసియా సంక్షోభం వంటి సవాళ్లు ఎదురైనా భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించిందని నిర్మలా తెలిపారు. అయినా రాహుల్ గాంధీ ఉద్దేశపూర్వకంగా వాటిని విస్మరిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఎన్?డీఏ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బెంగళూరులో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సమావేశంలో పాల్గొన్న ఆమె రాహుల్?పై తీవ్ర విమర్శలు చేశారు. "లోక్‌సభలో కాంగ్రెస్ ప్రతిపక్ష నేత మాట్లాడిన ప్రతిసారీ ప్రతీదానిని తప్పుపట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాని అనుకుంటున్నారు. కానీ వాస్తవానికి భారతదేశ ప్రజల విజయాలనే ఆయన తక్కువ చేసి చూపిస్తున్నారు. త్వరలో దేశంలో పెద్ద విపత్తు సంభవిస్తుందని రాహుల్ చెబుతున్నారు. కానీ అది అవాస్తవం. భారతదేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని మా ప్రభుత్వం మాత్రమే చెప్పడం లేదు. జీడీపీ గణాంకాలతోపాటు, అంతర్జాతీయ ద్రవ్యవిధి సంస్థ (ఐఎంఎఫ్) కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. పశ్చిమాసియా సంక్షోభంతో చమురు సరఫరాలో అస్థిరత నెలకొన్నా, ప్రధాని మోదీ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలతో దేశంలో ఇంధన సరఫరాకు ఆటంకాలు ఏర్పడలేదు. కానీ రాహుల్ భారత్ ఇబ్బందుల్లో ఉందనే భావనను ప్రజల్లో కల్పించడానికి ప్రయత్నిస్తున్నారు."

**సవాళ్లు ఉన్నాయ్?!**

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన సరఫరాకు ఆటంకాలు, అవి ప్రపంచ వాణిజ్యపై చూపే ప్రభావాన్ని నిర్మలా సీతారామన్ వివరిస్తూ, ఈ సవాళ్లు కేవలం ముడిచమురు, ఎల్?పీజీ ధరల హెచ్చుతగ్గులకే పరిమితం



కాలేదని అన్నారు. "ఈ సవాళ్లు ముడి చమురు, ఎల్‌పీజీ ధరలపైనే కాకుండా అంతర్జాతీయ షిప్పింగ్ (రవాణా)పై కూడా ప్రభావం చూపుతాయి. యుద్ధ వాతావరణం ఉన్న ప్రాంతాల గుండా ఓడలను పంపడానికి షిప్పింగ్ కంపెనీలు వెనుకాడతాయి. ఓడలపై దాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరుగుతాయి. సరకు రవాణా చేసే ఓడ ఖాళీగా ఉన్నా, ముడి చమురుతో ఉన్నా బీమా ఖర్చులు మాత్రం గణనీయంగా పెరగడం ఖాయం. అయినప్పటికీ దేశానికి ఇంధన సరఫరా నిరంతరం అందేలా చూడడం కోసం చివరికి ఆ ఖర్చులన్నింటినీ భరించాల్సి ఉంటుంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ మోదీ సర్కార్? మన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇంధన సరఫరా జరిగేలా చూసింది. కానీ దురదృష్టవశాత్తు వీటిలో ఏదీ ప్రతిపక్ష నేతకు పట్టడం లేదు" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

**మోదీ హయాంలోనే అభివృద్ధి**

ఇక మోదీ 12 ఏళ్ల పాలన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కొనసాగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆయన పాలనలో దేశంలో పేదరికం తగ్గిందని, ఇంటింటికీ మంచి నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఉచిత ఎల్?పీజీ కనెక్షన్లు, ఆహార భద్రత కార్యక్రమాలు చేరేలా చూశామని పేర్కొన్నారు. మోదీ 12 ఏళ్ల పాలనాకాలంలో 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. 2013–14లో దేశంలో తీవ్రమైన పేదరికం 29.17 శాతం ఉండగా, అది ఇప్పుడు 11.28 శాతానికి తగ్గిందన్నారు. గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాల కింద 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి, నూటికి నూరు శాతం కవరేజీ సాధించామని పేర్కొన్నారు. అలాగే జన్? ధన్ ఖాతాలు, ఆధార్?, మొబైల్ కనెక్టివిటీని, డిజిటల్ పబ్లిక్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?ను అభివృద్ధి చేశామని తెలిపారు. దీని వల్ల నేడు దేశంలో 58 కోట్ల జన్?ధన్ ఖాతాలు, 144 కోట్లు ఆధార్ గుర్తింపు కార్డులు, 125 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఉన్నాయని గుర్తు చేశారు. యూపీఐ డిజిటల్ లావాదేవీలకు ప్రపంచస్థాయి నమూనాగా మారిందని అన్నారు. విజన్? 2047ను ప్రస్తావిస్తూ, "దీనిని సాధించడానికి ఇంకా 21 ఏళు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇది చాలా సుదూరంగా కనిపించవచ్చు. కానీ దీనిని సాధించడానికి మనమంతా కృషి చేయాలి. తద్వారా సబ్?కా సాత్?, సబ్?కా వికాస్? స్ఫూర్తితో 2047 నాటికి మన దేశం వికసిత్ భారత్?ను సాధించగలం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# శివసేన (యూబీటీ)లో చీలిక 'ఆపరేషన్ టైగర్'పై పార్టీ ఏమందంటే

టీఎంసీలో సంక్షోభం చెలరేగిన వేళ శివసేన ఉద్ధవ్ వర్గం చీలిక వచ్చిందంటూ ప్రచారం సాగుతోంది. ఆపరేషన్ టైగర్ దెబ్బకు శివసేన (యూబీటీ)లో చీలిక వచ్చిందని, ఆ పార్టీకి చెందిన 9 మంది ఎంపీలు ఏకనాథ్? శిందే నేతృత్వంలోని శివసేనలో చేరనున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే దీనిపై ఆ పార్టీ నేత, ఎంపీ సంజయ్? రౌత్ స్పందించారు. శివసేన (యూబీటీ) పార్లమెంట్ సభ్యులంతా కలిసి కట్టుకట్టుగానే ఉన్నారని అన్నారు. తమ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో ఈ ఎంపీలంతా పాల్గొన్నారని పేర్కొన్నారు. కనుక మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏకనాథ్? శిందే నేతృత్వంలోని శివసేన చేరనున్నారనే వార్తలను నమ్మవద్దని కోరారు.

"మీరు ఏ ఆపరేషన్ టైగర్ గురించి అడుగుతున్నారు? మేము అందరం పులలమే. మేము "ఆపరేషన్ వూల్ఫ్?' ప్రారంభించనున్నాం. మేము భయపడే ప్రసక్తే లేదు. మా పార్లమెంటరీ పార్టీ చెక్కుచెదరకుండా, ఐక్యంగా, బలంగా ఉంది. ఇకపై కూడా ఇలానే ఉంటుంది. ఆదివారం మా పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో జరిగిన సమావేశానికి నలుగురు ఎంపీలు స్వయంగా హాజరయ్యారు. మరో ఐదుగురు వీడియో కాన్ఫరెన్స్? ద్వారా ఇందులో పాల్గొన్నారు. ఆదిత్య సాహెబ్?, వినాయక్ రౌత్ కూడా అక్కడే ఉన్నారు. అందరి మధ్య మంచి చర్చ జరిగింది. నిజానికి ఇది ఒక సాధారణ సమావేశం. నెలకు ఒకసారి మేమంతా 'మాతోశ్రీ' (ఉద్ధవ్ నివాసం) వద్ద కలుస్తాం. ఆయన మాకు మార్గదర్శనం చేస్తారు. దీని కోసం అందరూ ఎంపీలు నేరుగా లేదా వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. కనుక ఆపరేషన్ టైగర్? పేరుతో చేస్తున్న వదంతులను నమ్మవద్దు."

ప్రస్తుతం మహారాష్ట్రలో 'ఆపరేషన్ టైగర్?' పేరుతో రాజకీయ రచ్చ జరుగుతోంది. 9 మంది శివసేన (యూబీటీ) ఎంపీలలో ఏడుగురు శిందే సేనతో టచ్?లో ఉన్నారని, వారు త్వరలో ఎన్?డీఏలో చేరే అవకాశం ఉందంటూ వార్తలు వచ్చాయి. బంగాల్?లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో కూడా ఇలాంటి అంతర్గత సంక్షోభం నెలకొని ఉంది. ఇప్పటికే టీఎంసీకి చెందిన 20 మంది ఎంపీలు పార్టీ అధినేత్రి మమతా బెనర్జీపై తిరుగుబాటు చేశారని, లోక్?సభలో తమను తాము ప్రత్యేక గ్రూపుగా ఏర్పడడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో 'ఆపరేషన్ టైగర్?'పై సర్వత్రా ఉత్కంఠ చెలరేగింది. అయితే శివసేన (యూబీటీ) నేతలు మాత్రం తమ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయన్న వార్తలను ఖండిస్తున్నారు. ఆ పార్టీకి చెందిన ఎంపీ అనిల్ దేశాయ్ మాట్లాడుతూ, "మా ఎంపీలు, ఎమ్మెల్యేలు రెగ్యులర్‌గా సమావేశం అవుతుంటారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సందర్భం అక్కరలేదు. ఇందులో వింతేమీ లేదు. మా 9 మంది ఎంపీలు అంతా కలిసికట్టుగా ఉన్నారు. మీడియాలో వస్తున్నవన్నీ అనవసర ఊహాగానాలే" అని అన్నారు. శివసేన (యూబీటీ)కి చెందిన మరో నేత అరవింద్ సావంత్ మాట్లాడుతూ, కొందరు ఎంపీలు ఆన్?లైన్?లో హాజరవ్వడానికి గల కారణాలు చెప్పారు. "ఒక సభ్యుని బిడ్డ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారు. మరొక ఎంపీ భార్యకు ఒంట్లో బాగాలేదు. ఇంకొకరి కుమార్తె వివాహం జరుగుతోంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ పరిస్థితులను అర్థం చేసుకోవాలి" అని పేర్కొన్నారు.

మరోవైపు ఆపరేషన్ టైగర్ గురించి మాట్లాడడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ నిరాకరించారు. శివసేన (యూబీటీ) సమావేశానికి ఎవరెవరు హాజరయ్యారనే విషయంపై తనకు ఏమీ తెలియదని అన్నారు.

**మరోసారి పార్టీలో చీలిక**

శివసేన (యూబీటీ) అధినేత, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఆదివారం ముంబయిలోని తన నివాసంలో ఒక సమావేశం నిర్వహించారు. అక్కడకు నేరుగా పార్టీ ఎంపీలు అనిల్ దేశాయ్, సంజయర్ రౌత్, రాజాభౌ పరాగ్ ప్రకాశ్ వాజే చేరుకున్నారు. సంజయ్ దేశ్‌ముఖ్, నగేశ్ పాటిల్ ఆష్టుర్? ఆన్?లైన్?లో పాల్గొన్నారు. కానీ ఆ పార్టీ ఎంపీలు పార్టీ మారనున్నారనే వార్తలు మాత్రం హల్‌చల్ చేస్తున్నాయి. కాగా, 2022లో శివసేన (యూబీటీ)లో పెద్ద చీలిక వచ్చింది. అప్పట్లో మెజారిటీ ఎమ్మెల్యేలు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏతో చేతులు కలిపారు.

## ఈ ఎక్స్‌ప్రెస్ ఆగేదేలేదు

**పారిస్:** ఫ్రాన్స్‌లో జరిగిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ భారత్–ఫ్రాన్స్ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. రెండు దేశాలు ఉమ్మడి విలువలు, ఉమ్మడి ప్రయోజనాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. భారత్–ఫ్రాన్స్ భాగస్వామ్యం భద్రత నుంచి స్థిరమైన అభివృద్ధి వరకు విస్తరించిందని ప్రధాని మోదీ అన్నారు. "ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ భారత్‌దే. ఈ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' ఆగదు. ఇది కొనసాగుతూనే ఉంటుంది. స్టార్టప్‌ల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంటుంది. భారత్‌తో కలిసి పనిచేయండి. ప్రపంచం కోసం సాంకేతికను అభివృద్ధి చేయండి. భారత్ వేగంగా, విస్తృత స్థాయిలో ఆవిష్కరణలు చేస్తోంది. స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది. ప్రపంచం మొత్తానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేస్తోంది. సాంకేతికత, ఆవిష్కరణలు, విధానాలు అన్నీ మనుషుల అవసరాలు, సంక్షేమం, జీవన నాణ్యతను మెరుగుపరచడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేస్తున్నాం. ఆవిష్కరణ భారత్ డీఎన్ఏలో ఉంది. గత 12 ఏళ్లలో భారత్ బలమైన ఆవిష్కరణ వ్యవస్థను నిర్మించింది. భారత్–ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యం ఉంది. ఇందులో నమ్మకం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి. భారత్ యువ ఆవిష్కర్తలు మానవాళి మొత్తానికి ఉపయోగపడే వాటిని కనుగొంటున్నారు" అని ప్రధాని మోదీ చెప్పారు.

**భారత్‌పై మెక్రాన్ ప్రశంసల జల్లు**

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ భారత్ ఆవిష్కరణ వ్యవస్థను ప్రశంసించారు. భారత్ తమ దేశంలో నిర్వహించిన తొలి 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నాయకుడిగా నిలిచిన ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. "భారత్ ఆవిష్కరణలు చేస్తోందా లేదా అన్నది ప్రశ్న కాదు. భారత్‌తో కలిసి ఎవరు ఆవిష్కరణలు చేస్తారు అన్నదే అసలు ప్రశ్న" అని మాక్రాన్ అన్నారు. భారత్‌కు చెందిన ప్రముఖ స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు ఆతిథ్యం ఇవ్వడం ఫ్రాన్స్‌కు గర్వకారణమని చెప్పారు. భారత్ సాంకేతిక విజయాలను ప్రస్తావిస్తూ చంద్రయాన్ – 3 ల్యాండింగ్ విజయాన్ని ఉదాహరణగా చూపించారు. ఆ మిషన్ భారత్ ఆవిష్కరణ శక్తి, అమలు సామర్థ్యం, పారిశ్రామిక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిందని అన్నారు. "పరిశోధన, ఆవిష్కరణ, అత్యాధునిక సాంకేతిక రంగాల్లో భారత్ వేగంగా ముందుకెళ్తోంది. ప్రపంచ ఆవిష్కరణ నాయక దేశంగా అవతరిస్తోంది" అని మాక్రాన్ చెప్పారు. కృత్రిమ మేధస్సు, వాతావరణ మార్పు వంటి కీలక రంగాల్లో భారత్–ఫ్రాన్స్ మధ్య నిజమైన భాగస్వామ్యం ఉందని ఆయన పేర్కొన్నారు. పౌర అణుశక్తి రంగంలో, ముఖ్యంగా చిన్న మాడ్యులర్ అణు రియాక్టర్ల విషయంలో సహకారాన్ని మరింత విస్తరించే అవకాశం ఉందని చెప్పారు.

## మెజారిటీ సాధన దిశగా ఎన్‌డీఏ అడుగులు

-మొదటిపేజీ తరువాయి

తలెత్తిన అంతర్గత తిరుగుబాటు బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది. రాజ్యసభలో ప్రస్తుతం ఎన్?డీఏ బలం 148 కాగా, ఝార్ఖండ్, మిజోరాంలో స్వతంత్ర స్థానాల ఎన్నికల ద్వారా మరో మూడు సీట్లు కూటమి ఖాతాలో పడనున్నాయి. దీనికి తోడు, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు రాజీనామా చేయడంతో, బంగాల్ ఉపఎన్నికల తర్వాత ఆ మూడు స్థానాలను కూడా ఎన్‌డీఏ గెలుచుకోనుంది. దీంతో ఎగువ సభలో ఎన్?డీఏ బలం 154కి చేరనుంది. రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించాలంటే 163 స్థానాలు ఉండాలి. దీనికి ఎన్‌డీఏ కూటమి కేవలం 9 స్థానాల దూరంలో ఉంటుంది. రానున్న రోజుల్లో మరికొందరు టీఎంసీ ఎంపీలు (సుమారు 20 మంది) రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈ కారణంగా ఎన్?డీఏ సులభంగానే 163 మార్కును దాటి, కీలక బిల్లుల ఆమోదానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సాధించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ ఏడాది నవంబర్‌లో ఉత్తరప్రదేశ్ నుంచి 10 మంది రాజ్యసభ ఎంపీలు పదవీ విరమణ చేయనున్నారు. గత యూపీ అసెంబ్లీలో సమాజ్‌వాదీ పార్టీకి బలం పెరగడం వల్ల అక్కడ కొన్ని స్థానాలను ఎన్?డీఏ కోల్పోయే ప్రమాదం ఉంది. మరోవైపు ప్రతిపక్ష 'ఇండియా' కూటమి బలం క్రమంగా క్షీణిస్తోంది. డీఎంకేకు చెందిన 8 మంది, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు కూటమికి దూరం కావడంతో ప్రస్తుతం 'ఇండియా' కూటమి బలం రాజ్యసభలో 64కి పడిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్‌కు 7 సీట్లు ఉండగా, బిజూ జనతా దళ్‌కు 6 సీట్లు ఉన్నాయి. ఎండీఎంకే వంటి స్వతంత్ర పార్టీలు బిల్లుల ఆధారంగా ఎటువైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉంది.

**లోక్‌సభలో మెజారిటీ కష్టమే!**

లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించాలంటే 363 మంది ఎంపీల మద్దతు అవసరం ఉంటుంది. తృణమూల్ కాంగ్రెస్ నుంచి విడిపోయిన దాదాపు 20 మంది ఎంపీలు ప్రత్యేక వర్గంగా ఏర్పడి ఎన్‌డీఏకు మద్దతు ఇవ్వడానికి సిద్ధమయ్యారు. వీరంతా సోమవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి, తాము టీఎంసీ నుంచి విడిపోతున్నట్లు అధికారిక లేఖను అందజేయనున్నారు. ఈ తిరుగుబాటు ఎంపీల మద్దతుతో లోక్‌సభలో ఎన్‌డీఏ బలం 313కి చేరనుంది. అయినప్పటికీ, లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి అవసరమైన 363 మార్కును చేరుకోవడానికి ఎన్?డీఏ దూరంలో ఉంటుంది.

**ఆ బిల్లులు పాసవ్వాలంటే?**

వచ్చే వర్షాకాల సమావేశాల్లో అత్యంత కీలకమైన బిల్లులను తీసుకురావడానికి ఎన్?డీఏ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కానీ రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించడానికి ప్రత్యేక మెజారిటీ అవసరం. దీని ప్రకారం, సభలో మొత్తం సభ్యుల్లో కనీసం సగం మంది హాజరు కావాలి. హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తేనే సదరు బిల్లు ఆమోదం పొందుతుంది. ఏప్రిల్?లో జరిగిన ఓటింగ్ సమయంలో 528 మంది ఎంపీలు హాజరయ్యారు. దీనివల్ల 2/3 మెజారిటీకి అవసరమైన సంఖ్య 352గా నిర్ణయించడమైంది. అయితే ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు రావడంతో, 54 ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది. ఒకవేళ బీజేపీ కనుక 2/3 మెజారిటీ సాధించగలిగితే చాలా సులువుగా తను అనుకున్న బిల్లును ఆమోదించగలుగుతుంది. మరి ఏం కానుందో చూడాలి.

## దైవ దర్శనానికి వెళ్లొస్తుండగా విషాదం.. బావిలోకి వ్యాన్ దూసుకెళ్లి 8 మంది భక్తులు మృతి



మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా సోలాపూర్ జిల్లా తాండుల్వాడి సమీపంలో పికప్ ట్రక్కు బావిలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది భక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురిని బావిలో నుంచి సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోలాపూర్ జిల్లాలోని రంజణిగావ్ గ్రామానికి చెందిన 14 మంది భక్తులు పికప్ వాహనంలో మస్వాడ్ ప్రాంతంలోని సిద్ధనాథ్ దేవాలయం దర్శించుకునేందుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో పండర్‌పూర్ వెళ్తుండగా.. తాండుల్వాడీ సమీపంలో ఒక్కసారిగా అదుపుతప్పిన పికప్ వాహనం రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. బావి పూర్తిగా నీటితో నిండి ఉండటంతో పికప్ ట్రక్కు క్షణాల్లోనే మునిగిపోయింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాల ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. బావిలో నుంచి ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. ఇక రో ఆరుగురిని సురక్షితంగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పికప్ ట్రక్కులో సాంకేతిక లోపం తలెత్తిందా? లేదా డ్రైవర్ నిర్లక్ష్యం కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ం

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137